అచల గురుమాతాజీ సమేత అచల గురూజీ
వారి అఖండ పరిపూర్ణ ఆశీస్సులతో



సత్య దీపిక ఉదయం

తెలుగు దినపత్రిక

SDU NEWS
SATHYA DEEPIKA UDAYAM
PLEASE SUBSCRIBE | SHARE | LIKE

ప్రచురణ : అమలాపురం | సంపుటి : 01 | సంచిక : 109 | మంగళవారం 20-10-2026 | ఎడిటర్: ఎస్.ఎస్ రావు | పేజీలు : 04 | వెల : 3-00

యెమెన్ ట్రైనింగ్ క్యాంప్‌పై హౌతీల దాడి..



- ప్రభుత్వ భద్రతా బలగాల శిక్షణ శిబిరంపై దాడి
- ఇరాన్ మద్దతు ఉన్న హౌతీ రెబెల్స్
- హౌతీల ఆధీనంలో ఉన్న ప్రాంతాలను తిరిగి స్వాధీనం

ఎల్‌నినో సంక్షోభం ప్రకృతి వైపరిత్యం కాదు..

- తెలంగాణలో నెలకొన్న తీవ్ర కరువు,
- కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతే..
- 23 ప్రశ్నలతో దాసోజు శ్రవణ్ బహిరంగ లేఖ
- ఎల్‌నినో, కరువు పరిస్థితులపై వాతావరణ శాఖ ఏప్రిల్‌లోనే హెచ్చరించి



స్థానిక సంస్థల్లోనూ కూటమికి జై కొట్టండి



-ట్రిపుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి
-బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 63.6 శాతం
-విద్యావంతులకు, విధ్వంసకారులకు మధ్య జరుగుతున్న పోరు ఈ ఎన్నికలు
-సీఎం చంద్రబాబు

అమరావతి,**సత్యదీపిక ఉదయం**

సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమికి పట్టం కడితే, కేంద్రం, రాష్ట్రం, స్థానిక ప్రభుత్వాల కలయికతో ట్రిపుల్ ఇంజన్ వేగంతో అభివృద్ధి పరుగులు పెడుతుందని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ప్రజాస్వామ్య పునాదులను మరింత పటిష్ఠం చేసేలా ఈ ఎన్నికల ఫలితాలు ఉండాలని ఆకాంక్షించారు. సోమవారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికలతో క్షేత్రస్థాయిలో నాయకత్వం బలపడుతుందని, అందుకే సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో అభ్యర్థుల

అమ్మవారిని దర్శించుకున్న మధ్యప్రదేశ్ సీఎం



22 మున్సిపాలిటీల్లో ఎన్నికలు వాయిదా వేయండి

-టీడీపీ దాడులతో నామినేషన్లు వేయలేకపోయాం
-ఈసీకి వైసీపీ వినతి



అమరావతి,**సత్యదీపిక ఉదయం**

రాష్ట్రంలోని 22 పట్టణ స్థానిక సంస్థల్లో కొత్తగా నామినేషన్లు స్వీకరించాలని లేదా ఎన్నికలను వాయిదా వేయాలని వైసీపీ సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని (ఎస్ఈసీ) కోరింది. అధికార టీడీపీ దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతూ తమ అభ్యర్థులను నామినేషన్లు వేయనీయకుండా అడ్డుకున్నారని ఆరోపిస్తూ వైసీపీ నేతల బృందం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠాను కలిసి ఫిర్యాదు చేసింది. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు,

మిగతా 2లో



రోడ్డు తవ్వేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు

-రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద చర్యలకు ఉప ముఖ్యమంత్రి ఆదేశం

అమరావతి,**సత్యదీపిక ఉదయం**

తిరుపతి జిల్లా, పుల్లంపేట మండల పరిధిలోని అనంతసముద్రం, పాపక్కగారిపల్లె గ్రామాల మధ్య పల్లెపండుగ కార్యక్రమం ద్వారా నిర్మించిన రోడ్డును ధ్వంసం చేసిన ఘటనను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తీవ్రంగా పరిగణించారు. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన వైసీపీ నాయకుడు సుబ్బారెడ్డిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం రోడ్డు ధ్వంసం, తదుపరి చర్యలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో సమీక్షించారు. వారం రోజుల క్రితం పల్లెపండుగ 3.0 ద్వారా రూ. 4.75 కోట్లతో నిర్మించిన రోడ్డును సుబ్బారెడ్డి అనే వ్యక్తి, వెంకటసుబ్బారెడ్డి అనే మరో వ్యక్తి సాయంతో

- మిగతా 2లో పేజీలో



ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల

659 జెడ్పీటీసీ, 9,829 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు
రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా

రాష్ట్రంలో రాజ్యమేలుతున్న స్టేట్ టెర్రరిజం

- పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న చంద్రబాబు
- ఎన్నికలంటే ఇంత భయమెందుకు?:
- వైయస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

పోలీసులే టీడీపీ మూకలకు రక్షణ కవచం



తాడేపల్లి, **సత్యదీపిక ఉదయం**

రాష్ట్రంలో జరుగుతున్న నగరపాలక, పురపాలక సంస్థల ఎన్నికల ప్రక్రియను అధికార తెలుగుదేశం పార్టీ పూర్తిగా ప్రహసనంగా మార్చేసిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. నామినేషన్ల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి స్క్రూటినీ వరకు గత మూడు రోజులుగా రాష్ట్రంలో నడుస్తున్న తతంగం చూస్తే అధికారంలో ఉన్న ప్రభుత్వమే వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని స్టేట్ టెర్రరిజంకు పాల్పడితే ఎలా ఉంటుందో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ప్రత్యక్షంగా చూపించారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీసులను అడ్డం పెట్టుకుని వైయస్సార్‌సీపీ అభ్యర్థులను నామినేషన్లు వేయనీయకుండా అడ్డుకోవడం, నామినేషన్ కేంద్రాల్లోనే అభ్యర్థులపై టీడీపీ గుండాలతో భౌతిక దాడులు చేయించడం



జియో ఐపీవోకు చరిత్రలోనే రికార్డు స్థాయి స్పందన..

- యాంకర్ బుక్‌లో రూ.2.5 లక్షల కోట్ల బిడ్లు!
- భారత స్టాక్ మార్కెట్ చరిత్రలోనే సరికొత్త రికార్డు!
- ప్రపంచంలోని ప్రముఖ పెట్టుబడి సంస్థలు పాల్గొన్నట్లు సమాచారం.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల

అమరావతి, ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 14 వ తేదీ ఎన్నికల షెడ్యూల్‌లో ప్రకటించిన విధముగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేతా తెలిపారు.రాష్ట్రంలో మొత్తం 28 జిల్లా ప్రజా పరిషత్‌ల పరిధిలో 659 జెడ్పీటీసీ స్థానాలకు, 659 మండల ప్రజా పరిషత్‌ల పరిధిలో 9,829 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మొత్తం 663 జెడ్పీటీసీ స్థానాల్లో నాలుగు, 9,858 ఎంపీటీసీ స్థానాల్లో 29 స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం లేదని తెలిపారు.

ఎన్నికల ముఖ్య వివరాలు:

రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో సుమారు 2.81 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో సుమారు 1.38 కోట్ల మంది పురుషులు, 1.42 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా ప్రజా పరిషత్‌లకు 28 మంది రిటర్నింగ్ అధికారులు, 659 మండల ప్రజా పరిషత్‌లకు 687 మంది రిటర్నింగ్ అధికారులు, అదనంగా 1,374 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించనున్నారు.పోలింగ్ నిర్వహణ కోసం మొత్తం 35,333 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,41,332 మంది ఇతర పోలింగ్ అధికారుల సేవలను వినియోగించుకోనున్నారు.

పోలింగ్ కేంద్రాలు, భద్రతా ఏర్పాట్లు:

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం మొత్తం 35,333 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటిలో 9,966 సున్నితమైన పోలింగ్ కేంద్రాలు, 9,186 అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాలు, 16,181 సాధారణ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు వివరించారు.

అభ్యర్థుల డిపాజిట్, ఎన్నికల వ్యయ పరిమితి:

ఎంపీటీసీ సభ్యులుగా పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు డిపాజిట్ మొత్తం రూ.1,500 కాగా, ఇతర అభ్యర్థులకు రూ.3,000గా నిర్ణయించారు. జెడ్పీటీసీ సభ్యులుగా పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు డిపాజిట్ రూ.3,000 కాగా, ఇతర అభ్యర్థులకు రూ.6,000గా నిర్ణయించారు.

ఎన్నికల వ్యయ పరిమితి:

ఎంపీటీసీ అభ్యర్థులకు రూ.4 లక్షలు, జెడ్పీటీసీ అభ్యర్థులకు రూ.8 లక్షలుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన రిజర్వేషన్లు, ఇతర వివరాలను సంబంధిత అధికారులు వెల్లడించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేతా తెలిపారు.

నామినేషన్ కేంద్రాల్లో శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

నామినేషన్ కేంద్రాల వద్ద చోటుచేసుకున్న ఘటనలపై సంబంధిత జిల్లా కలెక్టర్ల నుంచి నివేదికలు తెప్పించుకుని, తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలోని కొన్ని నామినేషన్ కేంద్రాల వద్ద చిన్నపాటి ఘర్షణలు, హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడంతో మైదుకూరు మునిసిపాలిటీ లోని కొన్ని వార్డులలో నామినేషన్ పత్రాలు చినిగిపోయినట్లు జిల్లా కలెక్టర్, కడప నివేదిక సమర్పించారు.

22 మున్సిపాలిటీల్లో ఎన్నికలు వాయిదా వేయండి

నారాయణమూర్తి తదితరులు కమిషనర్‌ను కలిసి దాడులకు సంబంధించిన వీడియో ఆధారాలతో కూడిన పెన్‌డ్రైవ్‌ను, మూడు వినతిపత్రాలను సమర్పించారు. అనంతరం అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఓటమి భయంతోనే టీడీపీ కార్యకర్తలు తమ నామినేషన్ పత్రాలను చించివేశారని, కొన్నిచోట్ల పోలీసులు వారికి సహకరించగా, మరికొన్ని ప్రాంతాల్లో పోలీసులే స్వయంగా పత్రాలను లాక్కున్నారని ఆరోపించారు.ఈ 22 పురపాలక సంఘాల్లో మొత్తం 809 వార్డులు/డివిజన్లు ఉండగా, కేవలం 321 చోట్ల మాత్రమే తమ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగలిగారని వైసీపీ వివరించింది. మిగిలిన 488 చోట్ల తమ పార్టీ తరఫున అభ్యర్థులే లేకుండా చేశారని, 8 మున్సిపల్ చైర్మన్ పదవులకు కూడా నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని తెలిపింది. మైదుకూరులో 19 నామినేషన్ పత్రాలను చించివేసిన నేపథ్యంలో ఎన్నికల సంఘం అక్కడ ఎన్నికలను వాయిదా వేసిందని, అదే తరహా చర్యలు ఈ 22 ప్రాంతాల్లోనూ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎంపీలు మిథున్ రెడ్డి, గురుమూర్తి, అవినాశ్ రెడ్డిపై జరిగిన దాడులను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆత్మకూరు, కనిగిరిలో స్క్రూటినీ కేంద్రాల్లోనే నామినేషన్ పత్రాలను చించివేశారని తెలిపారు. ప్రొద్దుటూరు, కుప్పంలో వైసీపీ కార్యకర్తలపై దాడులు జరిగాయని, కుప్పంలో ఛైర్మన్ అభ్యర్థి విజయ్ కుమార్ అపహరణకు గురయ్యారని, ఆయన ఆచూకీ ఇప్పటికీ తెలియరాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అపహరణకు గురైన అభ్యర్థులను వెంటనే కాపాడి, వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలని కోరారు.

సీసీటీవీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయాలన్న హైకోర్టు ఆదేశాలను పక్కాగా అమలు చేయాలని, హింసకు పాల్పడిన టీడీపీ నేతలపై కేసులు నమోదు చేయాలని, వారికి సహకరించిన అధికారులను ఎన్నికల విధుల నుంచి తక్షణమే తొలగించాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి మేయర్ అభ్యర్థి వాసు యాదవ్ బీసీ సర్టిఫికెట్ల అంశాన్ని నిబంధనల ప్రకారం,

ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా పరిశీలించాలని కోరారు. ఏకగ్రీవాలను ప్రకటించే ముందు బాధితులైన తమ అభ్యర్థులకు మరోసారి అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో రాజ్యమేలుతున్న స్టేట్ టెర్రరిజం

నామినేషన్ పత్రాలు చించివేసి అక్రమంగా తిరస్కరించడం వంటి దుర్మార్గాలకు తెగబడ్డారని ఆరోపించారు. ఇంతటి అరాచకం సృష్టిస్తూ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు గంటల తరబడి ప్రెస్ మీట్లు పెట్టి, ఏమీ తెలియనట్లు నీతి వాక్యాలు వల్లెవేస్తూ, తాము చేసిన పాపాలను వైయస్సార్‌సీపీపై నెట్టే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన సజ్జల ఆక్షేపించారు.

ఎన్నికలంటే ఇంత భయమెందుకు?:

ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో పోటీ చేయడానికి నామినేషన్ వేయడమే నేరమన్నట్లుగా చంద్రబాబు ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అసలు ఇంత పక్షపాతంగా జరుగుతున్న తతంగానికి ఎన్నికలు అని పేరు పెట్టడం ఎందుకు? ప్రజల్లో మీకు ఆదరణ ఉంటే, అభివృద్ధి చేసి ఉంటే నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించి ప్రజల ఆశీర్వాదం పొందాలి. సాధారణ ఎన్నికలు వచ్చేది మరో రెండేళ్ల తర్వాత మాత్రమే, అయినా ఎన్నికలంటే చంద్రబాబుకు ఎందుకింత భయం? ప్రజల తీర్పుకు భయపడే పాలకులే ఎన్నికల్లో పోటీని అడ్డుకుంటారు. నామినేషన్ కేంద్రాల్లో టీడీపీ మూకలకు యథేచ్ఛగా ప్రవేశం కల్పిస్తూ, వైయస్సార్‌సీపీ అభ్యర్థులకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం చంద్రబాబు పాలనలో సీఎంఓలో ఒక విభాగంలా మారిపోయింది.

పోలీసులే టీడీపీ మూకలకు రక్షణ కవచం:

అభ్యర్థులను రక్షించాల్సిన పోలీసులే టీడీపీ గూండాలకు రక్షణ కవచంగా నిలబడి సహకరిస్తున్నారు. ప్రొద్దుటూరులో మా చైర్మన్ అభ్యర్థిని భద్రంగా తీసుకెళ్లి స్క్రూటినీ చేయిస్తామని నమ్మబలికిన పోలీసులే గేటు లోపలికి తీసుకెళ్లి టీడీపీ మూకలకు అప్పగించారు. పోలీసుల సమక్షంలోనే మా అభ్యర్థిపై దాడి చేసి, చొక్కా చించి, మెడలోని బంగారు గొలుసు లాక్కున్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రసాద్ రెడ్డితో ఎస్పీ హామీ ఇచ్చారని ఒప్పించి మరీ తీసుకెళ్లి ఈ దారుణానికి ఒడిగట్టారు. ఈ దాడులకు నిరసన తెలిపిన మా శ్రేణులపై తిరిగి పోలీసులే లాఠీచార్జ్ చేశారు.

యెమెన్ ట్రైనింగ్ క్యాంప్‌పై హౌతీల దాడి.. 53 మంది మృతి

యెమెన్‌లోని షబ్వా ప్రావిన్స్‌లో హౌతీలు సోమవారం భీకర దాడి చేశారు. ఇరాన్ మద్దతు ఉన్న హౌతీ రెబెల్స్.. ప్రభుత్వ భద్రతా బలగాల శిక్షణ శిబిరంపై దాడి చేశారు. ఈ దాడిలో 53 మంది మరణించగా, 200 మంది గాయపడ్డారని స్థానిక అధికారులు తెలిపారు.యెమెన్, యెమెన్‌లోని షబ్వా ప్రావిన్స్‌లో హౌతీలు సోమవారం భీకర దాడి చేశారు. ఇరాన్ మద్దతున్న హౌతీ రెబెల్స్.. ప్రభుత్వ భద్రతా బలగాల శిక్షణ శిబిరంపై దాడి చేశారు. ఈ దాడిలో 53 మంది మరణించగా, 200 మంది గాయపడ్డారని స్థానిక అధికారులు తెలిపారు. శిక్షణ కార్యక్రమం జరుగుతున్న సమయంలో హౌతీలు తమ భద్రతా దళాలపై మూడు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించారని అధికారిక వర్గాలు వెల్లడించాయి.

కాగా.. యెమెన్ ట్రైనింగ్ క్యాంపును లక్ష్యంగా చేసుకుని దాడి చేశామని హౌతీ మిలిటరీ ప్రతినిధి యహ్యా సరీ ఎక్స్‌లో తెలిపారు. ఆ శిక్షణ శిబిరాన్ని సౌదీ బలగాలు నడుపుతున్నాయని ఆయన చెప్పారు. అయితే, సరీ కామెంట్లపై సౌదీ అధికారులు స్పందించలేదు. హౌతీల ఆధీనంలో ఉన్న ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వ బలగాలు ఈనెల నుంచి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. కాగా.. గత నెలలో బాబ్ ఎల్ మందెబ్ జలసంధిని హౌతీలు దాటడంతో హూతీలకు, సౌదీల నేతృత్వంలోని కూటమి మద్దతు ఉన్న అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన యెమెన్ ప్రభుత్వానికి మధ్య భీకరంగా పోరు జరుగుతోంది.

స్థానిక సంస్థల్లోనూ కూటమికి జై కొట్టండి

ఎంపికలో ఎన్నడూ లేనంత కసరత్తు చేస్తున్నామని వివరించారు.పట్టణ స్థానిక ఎన్నికల్లో మాదిరిగానే గ్రామీణ ఎన్నికల్లోనూ ఇదే స్థాయిలో కసరత్తు చేస్తామన్నారు. ఆయారాం గయారాం సంస్కృతికి స్వస్తి పలుకుతూ, మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్లను ప్రజలే నేరుగా ఎన్నుకునే విధానాన్ని తీసుకొచ్చామని తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభీష్టానికి ప్రాధాన్యతనిస్తూ, సామాజిక పునరేకీకరణ (సోషల్ రీ-ఇంజనీరింగ్) చేపట్టామని చెప్పారు. ఇందులో భాగంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు 63.6 శాతం స్థానాలు కేటాయించామని, ఒక్క బీసీలకే 35 శాతానికి పైగా సీట్లు ఇచ్చి పెద్దపీట వేశామని వెల్లడించారు. విద్యావంతులు, యువత, మహిళలు, పార్టీకి సేవలందించిన వారికే టికెట్లు ఇచ్చామని, ప్రతి మేయర్ స్థానాన్ని ఒక్కో సామాజిక వర్గానికి కేటాయించామని చంద్రబాబు పేర్కొన్నారు.

చెప్పాం.. చేస్తున్నాం:

2024 సార్వత్రిక ఎన్నికల్లో 94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, పవన్ కళ్యాణ్‌తో కలిసి ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ సంక్షేమ పాలన అందిస్తున్నామని తెలిపారు. దేశంలోనే అత్యధికంగా సామాజిక భద్రత పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని, ఇది అతిపెద్ద నగదు బదిలీ కార్యక్రమమని కొనియాడారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని, అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, దీపం-2.0 వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు .విశాఖ, విజయవాడల్లో సంపూర్ణ హక్కులతో ఇళ్ల పట్టాలు, రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, డేటా సెంటర్ల నుంచి డిఫెన్స్ ప్రాజెక్టుల వరకు భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. 2029 నాటికి 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, గోదావరి-కావేరి అనుసంధానంతో దక్షిణాది రాష్ట్రాల నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.


విద్యావంతులకు, గంజాయి బ్యాచ్‌కు మధ్య పోటీ:

ఈ స్థానిక ఎన్నికలు విద్యావంతులకు, గంజాయి బ్యాచ్‌కు మధ్య జరుగుతున్న పోటీ అని చంద్రబాబు అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమమే ఎన్డీఏ అజెండా అయితే, హింసను ప్రేరేపించడమే 'గొడ్డలి పార్టీ' విధానమని విమర్శించారు.

రోడ్డు తవ్వేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు

100 మీటర్ల మేర ట్రాక్టర్‌తో దున్నేశారని, గ్రామస్థులు ఇచ్చిన సమాచారం మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు అధికారులు వివరించారు. సాయంత్రంలోపు అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బాధ్యులపై తీసుకోవాల్సిన చర్యలపై పవన్ కళ్యాణ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు సౌకర్యం కలిగించే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం క్షమించరాని నేరమని, పల్లెపండుగ రోడ్డు ధ్వంసం చేసిన వ్యక్తిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు పెట్టాలని ఆదేశించారు. ప్రజా ధనంతో నిర్మించిన రహదారిని ధ్వంసం చేయడం అనేది దుర్మార్గపు చర్య అనీ, ఆ చర్యలకి పాల్పడ్డ నాయకులు, వారి వెనుక ఉన్నవారినీ కూడా చట్టం ముందు నిలబెట్టాలని స్పష్టం చేశారు. ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం ఇచ్చే మౌలిక సదుపాయాలుకి ఎవరు నష్టం చేశారో వారి నిజ స్వరూపం అందరికీ తెలియచేయాలి అన్నారు. అనంతసముద్రం, పాపక్కగారిపల్లె గ్రామాల మధ్య రోడ్డును ధ్వంసం చేసిన వ్యక్తులపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ని వర్తింపజేసి జరిగిన నష్టాన్ని వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు.

ఎల్‌నినో సంక్షోభం ప్రకృతి వైపరిత్యం కాదు..



తెలంగాణలో నెలకొన్న తీవ్ర కరువు, ఎల్‌నినో పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం కాదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ అన్నారు. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ పరిపా లనా వైఫల్యం, నేరపూరిత నిర్లక్ష్యం వల్ల ఏర్పడిన మానవ తప్పిదమేనని మండిపడ్డారు.ఎల్‌నినో, కరువు పరిస్థితులపై వాతావరణ శాఖ ఏప్రిల్‌లోనే హెచ్చరించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలల పాటు నిద్రపోయిందని దాసోజు శ్రవణ్ విమర్శించారు. వర్షాకాలం ముగిసి పంటలు ఎండిపోయాక జీవో నెం.1523 ద్వారా కేబినెట్ సబ్ కమిటీని వేయడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. కేసీఆర్‌పై రాజకీయ కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేస్తూ 1,000 టీఎంసీలకు పైగా ప్రాణహిత వరద నీటిని సముద్రం పాలు చేశారని ఆరోపించారు. విద్యుత్ డిమాండ్‌ను సరిగ్గా అంచనా వేయలేక రోజుకు రూ. 42.92 కోట్ల ప్రజాధనాన్ని అధిక రేట్లకు కొనుగోలు చేస్తూ తగలేశారని అన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, సబ్ కమిటీ సభ్యులకు బహిరంగ లేఖను రాశారు. అందులో 23 సూటి ప్రశ్నలను సంధించారు.జీవో నెం. 1523లో నివేదిక సమర్పించడానికి ఎటువంటి గడువు గానీ, కరవు సహాయక చర్యల కోసం బడ్జెట్ గానీ కేటాయించలేదని, జలాశయాలు అడుగంటి తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్న తరుణంలో జిల్లాలకు కేవలం రూ. 1 కోటి కేటాయించడం సిగ్గుచేటని శ్రవణ్ పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రభుత్వం ముందు ఐదు కీలక డిమాండ్లను ఉంచారు. సబ్-కమిటీకి 15 రోజుల గడువు విధించి తగిన నిధులు సమకూర్చాలని, కరవు పరిస్థితులపై చర్చించేందుకు వెంటనే ఉభయ సభల ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసి రూ. 20,000 కోట్ల అత్యవసర సప్లిమెంటరీ బడ్జెట్‌ను ఆమోదించాలని కోరారు. అలాగే కరవు ఖర్చులు, నీటి వృథా, విద్యుత్ కొనుగోళ్లపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయడంతో పాటు, పంట నష్టపోయిన ప్రతి రైతుకూ, కౌలు రైతులకూ తక్షణమే ఎకరాలవారీగా పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

జియో ఐపీవోకు చరిత్రలోనే రికార్డు స్థాయి స్పందన..

రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ (జేపీఎల్) పబ్లిక్ ఇష్యూకు అంతర్జాతీయ, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి భారీ స్పందన లభించింది. ఐపీఓకు ముందు నిర్వహించిన యాంకర్ బుక్‌లో సుమారు రూ.2.5 లక్షల కోట్ల విలువైన బిడ్లు వచ్చినట్లు పలు నివేదికలు వెల్లడించాయి. భారత క్యాపిటల్ మార్కెట్ చరిత్రలో ఒక ఐపీవో యాంకర్ బుక్‌కు ఈ స్థాయిలో డిమాండ్ రావడం ఇదే తొలిసారని సంబంధిత వర్గాలు తెలిపాయి.

మొత్తం రూ.30,213 కోట్ల సమీకరణ లక్ష్యంలో భాగంగా యాంకర్ బుక్ ద్వారా రూ.8,110 కోట్ల విలువైన షేర్లను కేటాయించేందుకు ఉంచగా.. వాటి కోసం వచ్చిన బిడ్లు అందుబాటులో ఉన్న మొత్తానికి 30 రెట్లకుపైగా ఉన్నట్లు సమాచారం. ఈ స్పందన జియో వ్యాపార వృద్ధిపై సంస్థాగత పెట్టుబడిదారులకు ఉన్న అంచనాలను ప్రతిబింబిస్తోందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. జియో యాంకర్ బుక్‌లో ప్రపంచంలోని ప్రముఖ పెట్టుబడి సంస్థలు పాల్గొన్నట్లు సమాచారం. బ్లాక్‌రాక్, క్యాపిటల్ గ్రూప్, ఫిడెలిటీ ఇన్వెస్ట్‌మెంట్స్, టీ. రో ప్రైస్, ఫ్రోడర్స్, జేపీ మోర్గాన్ అసెట్ మేనేజ్‌మెంట్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, ఇన్వెస్కో, జానస్ హెండర్సన్ వంటి సంస్థలు బిడ్లు దాఖలు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ (క్యూఐఏ), నార్వేకు చెందిన నార్జెస్ బ్యాంక్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కూడా ఆసక్తి చూపినట్లు సమాచారం.

రక్తదానమే ప్రాణదానం!

ఎమ్మార్పీయస్ నాయకుడు గాలింకి రాము



తాళ్లపూడి 19అక్టోబర్ సత్యదీపిక ఉదయం:- చాగల్లు మండలం మీనానగరం గ్రామానికి చెందిన పట్టపగల నాగమణి వయసు 40 సంవత్సరాలు గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ రాజమహేంద్రవరం +మా హాస్పిటల్ లో చేరారు. వైద్యులు పరిశీలించి ఎమర్జెన్సీ గా ఆపరేషన్ చేయాలని కానీ, రక్తం చాలా తక్కువ స్థాయిలో ఉందని వెంటనే రక్తం ఎక్కించాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మార్పీయస్ తూర్పుగోదావరి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మరియు నిడదవోలు నియోజకవర్గం ఇంచార్జ్ గాలింకి రాము స్పందించి ఆమెకు రక్తదానం చేశారు.
15వ సారి రాము రక్త దానం చేసారు కేవలం ఎమ్మార్పీయస్ ఉద్యమాలలో చురుకుగా పాల్గొనడమే కాకుండా సామాజిక ఉద్యమ పోరాటాలు, మరియు తన చుట్టూ ఉన్న ప్రజలకోసం ప్రజా సేవలకు రాము ముందు వరసలో ఉంటాడని పలువురు ప్రశంసలు కురిపించడమే కాకుండా ఇలాంటి యువకుడుకి రాబోయే రోజుల్లో రాజకీయ అవకాశాలు వచ్చి ఉన్నత పదవులు అధిరోధించాలని ఆపదలో ఉన్న పేద ప్రజలకు అండగా నిలబడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

పాడేరు ఘాట్ లో భవానిల బలోరా బోల్తా

యువతి మృతి.. 20 మందికి గాయాలు ఒకరి పరిస్థితి విషమం



అనకాపల్లి అక్టోబర్ :19 (సత్యదీపిక ఉదయం బ్యూరో)
మాడుగుల పరిధిలో శరన్నవరాత్రి వేడుకల్లో విషాదం అలముకుంది.
పాడేరు వెళ్లి తిరిగి వస్తున్న భవానిల బొలెరో వ్యాన్ ఘాటి రోడ్డులో కోమలమ్మ పణుకు సమీపంలో బోల్తా పడింది. దీంతో 17 ఏళ్ల యువత మృతిచెందగా, 20 మంది గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. చోడవరం మండలం జుత్తాడ గ్రామానికి చెందిన 20 మంది భవాని భక్తులు సోమవారం మధ్యాహ్నం పాడేరు నుంచి తిరిగి వెళుతుండగా మార్గమధ్యంలో బ్రేకులు విఫలమై ఒక బండరాయికి ఢీకొని బోల్తా పడింది. దీంతో వారందరిని దగ్గర్లో గల మాడుగుల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారందరికీ వైద్యులు, డాక్టర్ నరేష్ డాక్టర్ నాయుడు వారి సిబ్బంది అత్యవసర సేవలు అందించారు. వీరిలో తలకు బాగా గాయాలైన ముసిలి నాయుడు తోపాటు మరికొందరిని అనకాపల్లి ఆసుపత్రికి తరలించారు
. గాయపడ్డ వారిలో 17 ఏళ్ల వేముల పూజిత అనే యువతి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సమాచారశీ అందుకున్న మాడుగుల ఎస్ఐ నారాయణరావు వారి సిబ్బంది ఆస్పత్రికి చేరుకొని వివరాలు సేకరించారు. ప్రమాద సమాచారం అందుకున్న జుత్తాడ గ్రామస్తులు పెద్ద ఎత్తున మాడుల్ ఆసుపత్రికి చేరుకుని తీవ్రంగా రోధిస్తున్నారు. ఆస్పత్రి ఆవరణ విషాదంతో అలముకుంది. గాయపడ్డ వారిలో ఆర్ రాజారావు, ఎం పవిత్ర, ఎం పద్మ, వి ద్వారక,
తనుజ, ఎం పావని, కే కావ్య శ్రీ, ఆర్ ప్రసన్న, పరదేశమ్మ, ఎం రేష్మ, ఎం యమునా, ఎం కావ్య శ్రీ, పి ప్రసన్న, కే వంశీ, కే ధరణి, ఆర్ ప్రసాద్, తరుణ్, ఎం జయ, సుందర్ తదితరులు ఉన్నారు.

చంద్రశేఖర్ నామినేషన్ తిరస్కరణపై కలెక్టర్‌కు వైసీపీ నేతల ఫిర్యాదు..

న్యాయం చేయాలని కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు విజ్ఞప్తి....



అమలాపురం, అక్టోబర్ 19 (సత్య దీపిక ఉదయం విలేకరి) : పట్టణం లోని స్థానిక మున్సి పాలిటీ 15వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంసాని చంద్రశేఖర్ నామినేషన్ తిరస్క రణకు సంబంధించిన పత్రాలను వైసీపీ నాయకులు జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్‌కు అందజేశారు...ఈ సందర్భంగా పినిపే శ్రీకాంత్ మాట్లాడుతూ, సంసాని చంద్రశేఖర్ నామినేషన్ తిరస్కరణ కూటమి ప్రభుత్వం చేసిన ప్రయత్నంలో భాగమని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్రంగా పరిశీలించి, అభ్యర్థికి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లను కోరినట్లు తెలిపారు...15వ వార్డు నామినేషన్ తిరస్కరణ వ్యవహారంపై ఉన్న అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, సంబంధిత పత్రాలను అందజేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసినట్లు వైసీపీ నాయకులు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ రావు, బొమ్మి ఇజ్రాయిల్,రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, అమలాపురం పరిశీలకుడు కటకంశెట్టి ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

గోకవరం జడ్పీ హైస్కూల్‌లో 2005--06 పదో తరగతి బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం.

రెండు దశాబ్దాలు తర్వాత ఒకే చోట చేరిన చిన్ననాటి స్నేహితులు



గోకవరం, అక్టోబర్ 19, (సత్య దీపిక ఉదయం విలేకరి):కాలం మారింది.. జీవితాలు మారాయి.. బాధ్యతలు పెరిగాయి.. కానీ చిన్ననాటి స్నేహం మాత్రం మారలేదు! దాదాపు 20 ఏళ్ల తర్వాత పదో తరగతి నాటి స్నేహితులంతా ఒక్కచోట చేరి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. గోకవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005--2006 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఒకప్పుడు ఒకే తరగతి గదిలో చదువుకున్న విద్యార్థులు.. నేడు జీవితంలో ఒక్కో దారిలో ప్రయాణిస్తున్నప్పటికీ, స్నేహబంధం వారందరినీ మళ్లీ ఒకచోట చేర్చింది. సుమారు 100 మంది పూర్వ విద్యార్థినీ విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొని సందడి చేశారు. పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలు, తోటి స్నేహితులతో చేసిన అల్లరి, ఉపాధ్యాయుల బోధనలు.. ఇలా ఒక్కో జ్ఞాపకాన్ని గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఆత్మీయంగా పలకరింపులు.. జ్ఞాపకాలతో సందడి!
చాలా కాలం తర్వాత కలుసుకున్న స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చదువు పూర్తయిన తర్వాత తమ జీవితాల్లో చోటుచేసుకున్న మార్పులు, కుటుంబాలు, ఉద్యోగాలు, సాధించిన విజయాలను పరస్పరం పంచుకున్నారు. ఇన్నేళ్లు గడిచినా తమ మధ్య స్నేహం చెక్కుచెదరకపోవడం ఈ సమ్మేళనంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యాబుద్ధులు నేర్పిన గురువులతో ఆత్మీయ క్షణాలు గుర్తు చేసుకుని కన్నీటిపర్యంతం అయ్యారు..తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను కలుసుకోవడం పూర్వ విద్యార్థులకు ప్రత్యేక ఆనందాన్ని కలిగించింది. విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్రను గుర్తుచేసుకుంటూ, పాఠశాలతో తమకున్న అనుబంధాన్ని మరోసారి చాటుకున్నారు. రెండు దశాబ్దాల తర్వాత జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనం పూర్వ విద్యార్థులందరిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. చిన్ననాటి స్నేహం జీవితాంతం నిలిచిపోతుందనే సందేశాన్ని చాటిచెప్పింది. అప్పటి జ్ఞాపకాలను మళ్లీ కళ్లముందు నిలిపిన ఈ కలయిక ప్రతి ఒక్కరికీ మధురానుభూతిని మిగిల్చింది.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.వి.ఎస్. శాస్త్రి, వి.వి. శేషావతారం, ఆర్. రామారావు, జి.వి. రమణ, ఎం. శ్రీనివాస్, అర్జునుడు, రాజశేఖర్, హనుమంతరావు, వనపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి



తాళ్లపూడి 19 అక్టోబర్ సత్యదీపిక ఉదయం:-
స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా సాగెందుకు రాజకీయ పార్టీలన్ని సహకరించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి జయలక్ష్మి కోరారు. ఎన్నికల సందర్భంగా మండలంలోని పలు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసారు. నామినేషన్ వేసేటప్పుడు గాని, ఉప సంహరణ సమయంలో కానీ ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించాలని కోరారు. అభ్యర్థితో పాటు ముగ్గురుని మాత్రం లోపలకు అనుమతిస్తామని, స్క్రూట్నీ సమయంలోపలే అభ్యంతరాలు తెలపాలని, ఎన్నికలకు సంబంధించిన అంశాలను ఆర్వో ప్రస్తావించారు. ఈ సమావేశంలో ఆర్వోతో పాటు ఎస్సై టి. రామకృష్ణ, తహసీల్దార్ లక్ష్మి లావణ్య, ఎంపీడీఓ అమ్మిరాజు పాల్గొన్నారు.

గోకవరం జడ్పీ హైస్కూల్‌లో 2005--06 పదో తరగతి బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం.



గోకవరం, అక్టోబర్ 19, (సత్య దీపిక ఉదయం విలేకరి):కాలం మారింది.. జీవితాలు మారాయి.. బాధ్యతలు పెరి గాయి.. కానీ చిన్న నాటి స్నేహం మాత్రం మారలేదు! దాదాపు 20 ఏళ్ల తర్వాత పదో తరగతి నాటి స్నేహితులంతా ఒక్కచోట చేరి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. గోకవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005--2006 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఒకప్పుడు ఒకే తరగతి గదిలో చదువుకున్న విద్యార్థులు.. నేడు జీవితంలో ఒక్కో దారిలో ప్రయాణిస్తున్నప్పటికీ, స్నేహబంధం వారందరినీ మళ్లీ ఒకచోట చేర్చింది. సుమారు 100 మంది పూర్వ విద్యార్థినీ విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొని సందడి చేశారు. పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలు, తోటి స్నేహితులతో చేసిన అల్లరి, ఉపాధ్యాయుల బోధనలు.. ఇలా ఒక్కో జ్ఞాపకాన్ని గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఆత్మీయంగా పలకరింపులు.. జ్ఞాపకాలతో సందడి!చాలా కాలం తర్వాత కలుసుకున్న స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చదువు పూర్తయిన తర్వాత తమ జీవితాల్లో చోటుచేసుకున్న మార్పులు, కుటుంబాలు, ఉద్యోగాలు, సాధించిన విజయాలను పరస్పరం పంచుకున్నారు. ఇన్నేళ్లు గడిచినా తమ మధ్య స్నేహం చెక్కుచెదరకపోవడం ఈ సమ్మేళనంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
విద్యాబుద్ధులు నేర్పిన గురువులతో ఆత్మీయ క్షణాలు గుర్తు చేసుకుని కన్నీటిపర్యంతం అయ్యారు..తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను కలుసుకోవడం పూర్వ విద్యార్థులకు ప్రత్యేక ఆనందాన్ని కలిగించింది. విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్రను గుర్తుచేసుకుంటూ, పాఠశాలతో తమకున్న అనుబంధాన్ని మరోసారి చాటుకున్నారు.

రెండు దశాబ్దాల తర్వాత జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనం పూర్వ విద్యార్థులందరిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. చిన్ననాటి స్నేహం జీవితాంతం నిలిచిపోతుందనే సందేశాన్ని చాటిచెప్పింది. అప్పటి జ్ఞాపకాలను మళ్లీ కళ్లముందు నిలిపిన ఈ కలయిక ప్రతి ఒక్కరికీ మధురానుభూతిని మిగిల్చింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.వి.ఎస్. శాస్త్రి, వి.వి. శేషావతారం, ఆర్. రామారావు, జి.వి. రమణ, ఎం. శ్రీనివాస్, అర్జునుడు, రాజశేఖర్, హనుమంతరావు, వనపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

8 వ ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతి మహోత్సవం బ్రోచర్ ఆవిష్కరణ, తెలుగు వైభవం చిగురింప జేయండి

కవితావిపంచి గిడ్డి సుబ్బారావు



కొత్తపేట, అక్టోబరు 19.(సత్య దీపిక ఉదయం ప్రతినిధి)
శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ సిఈవో కళారత్న డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో జాతీయ కోఆర్డినేటర్ కేత శ్రీనివాస్ , అమెరికా దేశ అధికార ప్రతినిధి డా.జేమ్స వాట్ కొమ్ము మరియు తూర్పు గోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 1 వ తేదీన ధవళేశ్వరం లో జరిగే 8వ ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక మహోత్సవం కార్యక్రమం బ్రోచర్ ను కొత్తపేట కవులు కవితా విపంచి గిడ్డి సుబ్బారావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమం లో , డాక్టర్ వి.వి.ఎస్ సుబ్బారావు , సూర్యమిత్ర అధ్యంకి బుద్ధ చంద్రదేవ్, వాసంశెట్టి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు . అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు.

శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి



అనకాపల్లి పట్నం,అక్టోబర్:19(సత్యదీపిక ఉదయం బ్యూరో)
ఉత్తరాంధ్రుల ఇలవేల్పు, అనకాపల్లి గవరపాలెంలో వెలసిన శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సోమవారం విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్ అమ్మవారిని దర్శించుకున్నారు. ?ఆలయానికి విచ్చేసిన ఐజీకి ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కర్పూర హారతిని స్వీకరించారు.
అనంతరం ఆలయ మర్యాదలతో పండితుల వేదాశీర్వచనం మధ్య ఐజీ గోపీనాథ్ జట్టి గారిని శాలువాతో ఘనంగా సత్కరించి, శ్రీ నూకాంబిక అమ్మవారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు మరియు అమ్మవారి దివ్య చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో:పీలా నాగశ్రీను (గొల్ల బాబు) – దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ?ప్రేమ కుమార్ – అనకాపల్లి టౌన్ సీఐ ?నాగేశ్వరరావు – అనకాపల్లి ట్రాఫిక్ సీఐ ?ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఈ అరుదైన ధగధగల బ్రా వెళ



ఈ అరుదైన ధగధగల బ్రా వెళ రూ.474 కోట్లు.. ఆ అందానికి ఫ్యాషన్ ప్రియులు గిలగిలా! ఇది చాలా అరుదైన బ్రా. ఇప్పటివరకూ రూపొందించిన బ్రాలలో అత్యంత ఖరీదైనది కూడా ఇదే. అయితే దీనిని ధరించినది ప్రముఖ మీడియా సెలబ్రిటీ కం ఎంటర్ ప్రెన్యూర్ కైలీ జెన్నర్. ఈ బ్యూటీ అలా ర్యాంప్ పై క్యాట్ వాక్ చేస్తుంటే కళ్లన్నీ ఆ ధగధగల బ్రాపైనే. లాస్ ఏంజెలెస్‌లో అక్టోబర్ 18న అత్యంత వైభవంగా జరిగిన విక్టోరియాస్ సీక్రెట్ ఫ్యాషన్ షోలో ప్రఖ్యాత బ్యూటీ ఎంటర్‌ప్రెనర్ కైలీ జెన్నర్ అద్భుతమైన అరంగేట్రం చేశారు. ఈ వేదికపై ఈ అందాల భరిణె బ్రాండ్ ప్రమోషన్స్ లో భాగంగా అత్యంత పాపులరైన -ఫాంటసీ బ్రా-ను ధరించి రన్‌వేపై నడిచి అందరి దృష్టిని ఆకర్షించారు. ముఖ్యంగా 2018 తర్వాత ఈ ఐకానిక్ ఫాంటసీ బ్రా మళ్లీ రన్‌వేపైకి రావడం ఈ ఫ్యాషన్ షో ప్రత్యేకతను మరింత పెంచింది.

త్రివిక్రమ్ (శ) సునీల్: బెస్ట్ ఫ్రెండ్స్ పంజాగుట్ట రూమ్ జ్ఞాపకాలు ఈ ప్రదర్శనలో కైలీ ధరించిన ఫాంటసీ బ్రా ఎంతో ప్రత్యేకమైనది.. అత్యంత విలువైంది. లగ్జరీ జ్యువెలరీ హౌస్ -జాకోబ్ అండ్ కో- భాగస్వామ్యంతో రూ.474 కోట్లకు పైగా విలువ చేసే (50 మిలియన్లు) ఈ అద్భుతమైన డిజైన్‌ను రూపొందించారు. నాలుగు పౌండ్ల బరువున్న ఈ బ్రాలో 4,410 సహజ వజ్రాలు , 75.54 క్యారెట్ల రేడియంట్-కట్ ఫ్యాన్సీ వివిడ్ ఎల్లో డైమండ్‌ను పొందుపరిచారు. ఈ అరుదైన కళాఖండాన్ని సృష్టించడానికి 15 మంది నిపుణులైన కళాకారులు దాదాపు 1000 గంటల పాటు శ్రమించారు. ఆనందికి గుర్తింపు కరువురన్‌వేపై తన విజయవంతమైన ప్రదర్శన అనంతరం కైలీ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో బ్యాక్‌స్టేజ్ విశేషాలను అభిమానులతో షేర్ చేసుకున్నారు. తన పేరు ఎంబ్రాయిడరీ చేసిన -విక్టోరియాస్ సీక్రెట్ ఏంజిల్స్- చిహ్నమైన డైమండ్-ఎన్‌క్రస్టెడ్ వింగ్స్ ఉన్న సిగ్నేచర్ పింక్ స్ట్రెప్డ్ రోబ్‌లో ఆమె బ్యాక్‌స్టేజ్‌లో కనిపించారు. ఈ అరుదైన , మధురమైన అనుభూతిని -బెస్ట్ డే ఎవర్- అంటూ కైలీ తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ అరుదైన ప్రదర్శనకు కైలీకి కుటుంబ సభ్యులు- సన్నిహితుల నుంచి భారీగా మద్దతు లభించింది. ఆమె తల్లి క్రిస్ జెన్నర్ -నా స్వీట్ ఏంజిల్ గర్ల్, నీ గురించి చాలా గర్వంగా ఉంది- అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, కైలీ దానిని తిరిగి షేర్ చేశారు. అలాగే తన బెస్ట్ ఫ్రెండ్ స్టాసి కరణికొలావు, అలబామా బార్కర్ .. హెయిర్ స్టైలిస్ట్ ఇగోర్ రోలెస్ వంటి సన్నిహితులు కూడా సోషల్ మీడియా వేదికగా తమ మద్దతును, అభినందనలను తెలిపారు. నానికి చెడ్డపేరు తీసుకురాకూడదని ఫిక్స్ అయ్యా.. ఫ్యాషన్ షోలో కైలీ రన్‌వేపై నడుస్తున్న సమయంలో ప్రేక్షకుల సీట్లలో కూర్చున్న ఆమె తల్లి క్రిస్ జెన్నర్ .. ప్రియుడు తిమోతీ చలమెట్ ఎంతో గర్వంగా ఉత్సాహపరిచారు. వారిద్దరూ ఎంతో ఆనందంగా క్లాప్స్ కొడుతూ కైలీని ఎంకరేజ్ చేశారు. అత్యంత విలువైన ఫాంటసీ బ్రా ప్రదర్శనతో కైలీ జెన్నర్ ఈ విక్టోరియాస్ సీక్రెట్ షోలో ఫ్యాషన్ చరిత్రలో నిలిచిపోయేలా తన అరంగేట్రాన్ని విజయవంతంగా కొనసాగించారు.

రకుల్ బికినీ కంటే ఘాటుగా..ఈ క్యాలెండర్ క్రేజ్ ఇంకా ఉందా?


రకుల్ బికినీ కంటే ఘాటుగా..ఈ క్యాలెండర్ క్రేజ్ ఇంకా ఉందా? టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కు మకాం మార్చిన రకుల్ ప్రీత్ సింగ్, గ్లామర్ ట్రీట్ ఇవ్వడంలో ఎప్పుడూ ముందుంటుంది. పెళ్లి తర్వాత కూడా అమ్మడి స్పీడ్ ఏమాత్రం తగ్గలేదు. లేటెస్ట్ గా ప్రముఖ బాలీవుడ్ సెలబ్రిటీ ఫోటోగ్రాఫర్ దబూ రత్నానీ క్యాలెండర్ కోసం రకుల్ ఇచ్చిన ఫోజు ఇప్పుడు నెట్టింట సెగలు రేపుతోంది. రెడ్ కలర్ బ్యాక్ డ్రాప్ లో బ్లాక్ షార్ట్, దానికి మ్యాచింగ్ గా బ్లాక్ లెదర్ జాకెట్ వేసుకుని రకుల్ కనిపించిన తీరు కుర్రకారు మతి పోగొడుతోంది. జాకెట్ బటన్స్ ఓపెన్ చేసి, లెగ్స్ అందాలతో ఇచ్చిన ఈ బోల్డ్ ఫోజు సాధారణ బికినీ ఫోటోల కంటే చాలా ఘాటుగా ఉందని నెటిజన్లు పాజిటివ్ గా పొగిడేస్తున్నారు. లాంగ్ బ్లాక్ బూట్స్, గోల్డ్ చైన్ బెల్ట్ తో రకుల్ తనలోని దేరింగ్ యాంగిల్ ను బయటపెట్టింది. నిజానికి ఒకప్పుడు దబూ రత్నానీ క్యాలెండర్ లో కనిపించడం అంటే బాలీవుడ్ స్టార్లకు ఒక పెద్ద స్టేటస్ సింబల్ లా ఉండేది. ఏడాదికి ఒకసారి వచ్చే ఈ క్యాలెండర్ లో తమ అభిమాన హీరోయిన్లు ఎంత బోల్డ్ గా కనిపిస్తారో అని ఆడియన్స్ కూడా ఈగర్ గా వెయిట్ చేసేవాళ్లు. ఆ ఒక్క ఫోటోతోనే హీరోయిన్ల క్రేజ్ అమాంతం పెరిగిపోయేది. కానీ ఇప్పుడు ట్రెండ్ పూర్తిగా మారిపోయింది.



రామాయణ.. అనుకున్నట్లే 'ప్లాన్' అంతా సెట్!

ఎందుకంటే.. 2026లో

రామాయణ.. అనుకున్నట్లే ప్లాన్ అంతా సెట్! ఒక భారీ సినిమా రైట్స్ దక్కించుకోవడం ఒక టాస్క్ అయితే.. ఆ మూవీతో మంచి లాభాలు పొందడం మరో పెద్ద టాస్క్. ఇప్పుడు ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ దిల్ రాజు ముందున్న టార్గెట్ ఇదే. రణబీర్ కపూర్, సాయిపల్లవి, యశ్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న రామాయణ సినిమాను తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేసే బాధ్యతలను ఆయన తీసుకున్నారు. దీంతో ఆ సినిమాపై ఉన్న అంచనాలతో పాటు, దిల్ రాజు ప్లాన్ పై మళ్లీ చర్చ మొదలైంది. నితేశ్ తివారీ దర్శకత్వంలో రామాయణ రెండు పార్టులుగా తెరకెక్కుతోంది. మొదటి భాగాన్ని నవంబర్ 5న విడుదల చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఆ సినిమాను ఎస్వీసీ సంస్థ విడుదల చేయనుంది. ఆ విషయాన్ని రీసెంట్ గా మూవీ టీమ్ సోషల్ మీడియాలో అఫీషియల్ గా అనౌన్స్ చేసింది. అయితే దిల్ రాజుకు ఆ మూవీ రిజల్ట్ ఇప్పుడు ఇంపార్టెంట్ గా మారింది.'బేబీ' తర్వాత మహేష్ బాబు కాంపౌండ్‌లో అడుగు..! ఎందుకంటే.. 2026లో ఇప్పటి వరకు డిస్ట్రిబ్యూషన్ లో ఆయనకు అనుకున్న రేంజ్ లో రిజల్ట్స్ రాలేదు. భారీ అంచనాలతో వచ్చిన కొన్ని సినిమాలు నిరాశపరిచాయి. దీంతో ఇప్పుడు రామాయణ వంటి బడా సినిమాపై ఫోకస్ పెట్టారు.





నాని బ్లడీ రోమియో షూటింగ్ షురూ.. ఇంతకీ లొకేషన్ ఎక్కడో తెలుసా..?

రీసెంట్‌గా శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో ప్యారడైజ్ మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు నాని. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. అక్టోబర్ 22న నెట్‌ఫ్లిక్స్‌లో కూడా సందడి చేయబోతుంది. కాగా ఇక తన నెక్ట్స్ మూవీ బ్లడీ రోమియో పై ఫోకస్ షిఫ్ట్ చేశాడు నాని.

అభిమానులు, మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న షూటింగ్ టైం రానే వచ్చింది. ఫిలింనగర్ సర్కిల్ సమాచారం ప్రకారం దేశరాజధాని నగరం ఢిల్లీలో బ్లడీ రోమియో షూటింగ్ మొదలైంది. ఢిల్లీలో వారంపాటు ఈ తొలి షెడ్యూల్ కొనసాగనుందట. ఢిల్లీ షూటింగ్ తర్వాత నాని టీం నెక్ట్స్ షెడ్యూల్ కోసం హైదరాబాద్‌కు పయనం కానుందని ఇన్‌సైడ్ టాక్. ఇదిలా ఉంటే ఇంతకీ నానితో రొమాన్స్ చేయబోయే భామ ఎవరనేది ఇంకా సస్పెన్స్‌లోనే పెట్టేశారు మేకర్స్.. నిహారికా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రవీణ్ లక్కరాజు సంగీతం అందిస్తున్నాడు. మేకర్స్ ఈ మూవీని 2027 వేసవి కానుకగా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.

జైలర్ 2 క్లైమాక్స్ షూట్‌లో తలైవా టీంతో మోహన్ బాబు

..ట్రెండింగ్‌లో స్టిల్



తమిళసూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన సీక్వెల్ ప్రాజెక్ట్ జైలర్ 2) . నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్షన్‌లో బ్లాక్ బాస్టర్ మూవీ జైలర్‌కు కొనసాగింపుగా తెరకెక్కిన పార్ట్ 2లో తలైవా ముత్తువేళ్ పాండ్యన్‌గా మరోసారి తనదైన మార్క్‌ను చూపిస్తూ వసూళ్ల వర్షం కురిపిస్తున్నాడు. జైలర్ 2లో కన్నడ స్టార్ యాక్టర్ శివరాజ్ కుమార్, మాలీవుడ్ స్టార్ హీరో మోహన్ లాల్‌తోపాటు బాలీవుడ్ యాక్టర్ జాకీ ష్రాఫ్ కీలక పాత్రలో నటించారు.

తలైవా అండ్ ఈ స్టార్ యాక్టర్ల టీంను టాలీవుడ్ యాక్టర్ మోహన్ బాబు కలిశాడు. రజినీకాంత్, మోహన్ బాబు మంచి స్నేహితులని తెలిసిందే. జైలర్ 2 షూట్ లొకేషన్‌లో మోహన్ బాబు సందడి చేసిన స్టిల్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. జైలర్ 2 క్లైమాక్స్ షూటింగ్ జరుగుతున్న లొకేషన్‌కు మోహన్ బాబు వెళ్లాడు. షూటింగ్ బ్రేక్ టైంలో రజినీకాంత్, మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, ఎస్‌జే సూర్య, జాకీ ష్రాఫ్‌లతో కలిసి సరదాగా చిట్ చాట్ చేశాడు. లెజెండరీ యాక్టర్లంతా ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తున్న స్టిల్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.జైలర్ 2 విడుదలైన 4 రోజుల్లోనే వరల్డ్‌వైడ్‌గా రూ.425 కోట్లు రాబట్టి టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగా నిలుస్తోంది. బాక్సా ఫీస్ వద్ద స్ట్రాంగ్ ఓపెనింగ్ వీకెండ్‌గా నమోదు చేసిన జైలర్ 2 మరి రాబోయే రోజుల్లో ఇంకెన్ని రికార్డులు క్రియేట్ చేస్తుందో చూడాలి.

PRINTED , PUBLISHED & " and OWNER By, "S.S.RAO," And PRINTED at JS PRINTRS D.NO.2/720-7/1, -URBAN COLONY,TOWN &MANDAL ATMAKUR,NANDYAL
Andhra Pradesh, pin: 518422, And Published At DOOR NO: 5-642,ABBIREDDY COLONY, KAMANAGURUVU VILLAGE,AMALAPURAM MANDAL, DR.B.R.AMBEDKAR KONASEEMA DISTRICT, ANDHRA PRADESH - 533201.,"Email ID," sdudayam@gmail.com" Editor & Pro S.S.RAOR.N.I. NO : APTEL/26/A4267 MOBILE NUMBER: 9440869757, 9160541579

మలికిపురం మండలం ఎంపీపీ రేసులో గెడ్డం సింహం!

- జనరల్ స్థానంలో ఎంపీపీగా అవకాశం కల్పించాలని స్థానికుల ఆకాంక్ష!



మలికిపురం, అక్టోబర్ 19 (సత్య దీపిక ఉదయం ప్రతి నిధి) : మలికి పురం మండల ఎంపీపీ పదవికి సంబంధించి రాజకీయ వర్గాల్లో ఆసక్తిక రమైన చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు గెడ్డం సింహం పేరు ఎంపీపీ పద వికి సంబంధించి తెరపైకి వస్తోంది. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో మలికిపురం మండల జడ్పీటీసీ స్థానానికి పార్టీ తరపున పోటీ చేసిన గెడ్డం సింహం, స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. అయినప్పటికీ పార్టీ తరపున పోటీ చేసిన ఆయనకు జనరల్ స్థానంలో ఎంపీపీగా అవకాశం కల్పించాలని కొందరు స్థానికులు కోరుకుంటున్నట్లు చర్చ జరుగుతోంది. పార్టీ కోసం కష్టకాలంలో పోటీ చేసిన నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వాలనే అభిప్రాయం స్థానికంగా వ్యక్తమవుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మలికిపురం మండల ఎంపీపీ ఎంపికపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. మరి ఎంపీపీ పదవికి సంబం ధించి పార్టీ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

శ్రీదేవి ఆలయ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ జాతర వేడుకలు



గోకవరం , అక్టోబర్ 19 (సత్య దీపిక ఉదయం విలేకరి) : గోకవరం మండలం రంప ఎర్రంపాలెశీ గ్రామంలో శ్రీదేవి ఆలయ యూత్ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ సంబరా లను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. సంప్రదాయబద్ధంగా బతుకమ్మను అలంకరించి, పూజలు నిర్వహిస్తూ వేడుకల్లో సందడి చేశారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, యువత కలిసికట్టుగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంప్రదా యాలు, సంస్కృతిని కాపాడుతూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. జాతరను విజయవంతంగా నిర్వహించడంలో శ్రీదేవి ఆలయ యూత్ కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషించారు.

చేరికల జోరు టి. డి.పి హుషారు ...

వానపల్లి గ్రామంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన 250 మంది



కొత్తపేట, అక్టోబరు 19 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) – కొత్తపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో చేరికల జోరు కొనసాగు తోంది. కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో వైసీపీని వీడి పలు కుటుంబాలు టీడీపీలో చేరాయి. 250 మందికి పైగా మహిళలు, యువకులు, పెద్దలు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమక్షంలో టీడీపీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఎమ్మెల్యే సత్యానందరావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏళ్లలోనే ఇచ్చిన హామీలను నెరవే రుస్తూ, అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తోందన్నారు. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ అమలు, సంక్షేమ పథకాల అమలుతో ప్రజల్లో పూర్తి విశ్వాసం ఏర్పడిందన్నారు. అందుకే ఇతర పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా టీడీపీలోకి వస్తున్నా రన్నారు. వానపల్లి గ్రామం నుండి వచ్చిన ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత గౌరవం, ప్రాధాన్యత ఉంటుందన్నారు.పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సత్యానందరావు చేస్తున్న అభివృద్ధి పనులు, కూటమి ప్రభుత్వ పాలన చూసి ఆకర్షితులై టీడీపీలో చేరుతున్నట్లు తెలిపారు.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

- ఈ నెల 21 నుంచి నామినేషన్ల స్వీకరణ.. నవంబర్ 3న పోలింగ్, 5న ఓట్ల లెక్కింపు

కడియం అక్టోబర్19(సత్య దీపిక ఉదయం స్టాఫ్ రిపోర్టర్): ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జెడ్పీటీసీ రెండో విడత ఎన్నికల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఎన్నికల ప్రక్రియను నిర్దిష్ట గడువులో పూర్తి చేసేందుకు తేదీలను ఖరారు చేసింది. ఈ నెల 21వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుండగా, అదే రోజు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించారు. 23వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల పరిశీలన, 24వ తేదీ ఉదయం 8 గంటల నుంచి నామి నేషన్ల ఉపసంహరణ ప్రక్రియ నిర్వహించనున్నారు. 25వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. నామినేషన్ల ఆమోదంపై అప్పీళ్లకు 26వ తేదీ వరకు అవకాశం ఉండగా, 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు అప్పీళ్ల పరిష్కారం చేపడతారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నారు.

నవంబర్ 3న పోలింగ్ -

నవంబర్ 3వ తేదీ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. అవసరమైతే నవంబర్ 4వ తేదీన రీపోలింగ్ చేపట్టనున్నారు. నవంబర్ 5వ తేదీ ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభించి, లెక్కింపు పూర్తయిన వెంటనే ఫలితాలను ప్రకటించనున్నారు. ఎన్నికల ప్రక్రియలో పోటీ చేయదలచిన అభ్యర్థులు షెడ్యూల్‌లో పేర్కొన్న గడువులను గమనించి, నామినేషన్ల దాఖలుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని కడియం ఎన్నికల ఆఫీసర్ నేతల మల్లికార్జున్ రావు సూచిస్తున్నారు.





రామాయణ కథ - శుద్ధపరబ్రహ్మ స్వరూప సాక్షాత్కార సాధనా సోపానములు

(గత సంచిక తరువాయి) ఐహిక సుఖాలనాశించే కైకకు జన్మించిన భరతుడు రాజ్యం త పరిపాలించడానికి, సుమిత్ర పదంలోని తమోగుణ ప్రధానమైన రజోగుణమైన (1/8 వంతు పాయసం) శతృఘ్నునిగా భరతునికి సహాయం చేస్తూ ముక్తికి సాధన చేయడం రామ, లక్ష్మణ, భరత, శతృఘ్ను పాత్రలు గుణాలు. ఈ విధంగా సాధకుడైన వానికి మెట్లుమెట్లుగా దర్శనమైతుంటాయి. ఇది అంతరార్థం. ఇంత వరకు జరిగిన రామాయణ కథకు సూక్ష్మ విచారణ ఏమనగా "సాధకునిలోని సాత్విక, రాజస, తామసిక భావాల వలన తను సాధించవలసిన ముక్తి మార్గానికి అంతరాయం సంభవిస్తుండటం వలన విశ్వమంతటా సూది మొన గ్రుచ్చ సంధులేక వ్యాపించియున్న ఆత్మశక్తి (భగవానుని సాయం అర్థించడము) సాధకుడు ప్రేరేపించడం, సద్గురు మూర్తి కృప వలన ఆ శక్తి సాధకునకు కలగడం (పాయసం) దశేంద్రియాలను నిగ్రహిస్తూ (దశరథుడు) సాధకుడు ఆ శక్తిని తనలోని సత్త్వరజోతమోగుణాలకు పంచడం, దాని వల్ల కలిగిన ఆత్మశక్తితో ఆధ్యాత్మిక సాధన సాగిస్తూ రాజయోగ మార్గాన జీవితాన్ని నడిపిస్తూ ముక్తిపథం వైపు ప్రయాణం సాగించడం, సాధకుడు చేస్తున్న కార్యం. దేవతలు విష్ణువుకు రాక్షస బాధలు చెప్పి సాయమర్థించడం, విష్ణువు పుత్రునిగా జన్మించడానికి పుత్రకామేష్ఠియాగం చేయడం, దైవశక్తి పాయసం అందించడం, అది ముగ్గురు భార్యలకు పంచడం రామ, లక్ష్మణ, భరత, శతృఘ్నులు పుట్టడం అన్న కథకు సాధకుడు సాధనలో సాగించిన అంతరార్థములు తెలిసినవి. ఇది సాధనలో మొదటి మెట్టు దశేంద్రియ నిగ్రహం సాధన జరిగింది. రెండవ మెట్టు జ్ఞానసాధన ఇక్కడ నుండి దశరథుడు అనే సాధకుడు జ్ఞానసాధన మార్గంలో రామునిగా రూపాంతరం చెంది గురుసహాయంతో జ్ఞానసాదన సోపానం అధిరోహించాలి. మొదటి మెట్టు అయిన సాధనను అధిగమించడంలో సాధకునికి గురూపదేశానికి అర్హత కలిగి గురువు సాధకున్ని వెతుక్కుంటూ వస్తాడు. భాగవత కృష్ణ దేశికేంద్రులు వ్రాసిన కందార్థం "సాధన సంపత్తియు గల సాధకుడొక నరుడు, ఘోర సంసారమునన్ బాధపడలేక తన పుణ్యోదయమున గురుని చేరి" అనేది ఇంత వరకు జరిగిన సాధన రహస్యం సోపానం. కావున విశ్వామిత్రుడు దశరథ మహారాజు వద్దకు వస్తాడు. ఇచ్చట నుండి రామాయణ కథలోని "దశరథ" పదంతో చెప్పబడిన సాధకుడు క్రమంగా రాముడుగా మారిపోతాడు. దశరథుని సాధన వల్ల భగవత్ శక్తి కల్గి ఏర్పడిన ఆనందరూపజ్ఞానాంశమే రాముడు. దశరథపదం, రామపదం సాధకుని స్థితిని గుణాలను తెలిపే పదాలు. సాధకుడు మాత్రం మారడు. ఇంద్రియ నిగ్రహంతో సాధకునిలోని ఆనంద రూపమైన జ్ఞానం వికసించి, ఆ తర్వాత సద్గురు సహాయంతో ప్రకృతిని జయించి తన స్వస్వరూ పానుసంధానము చేయాలి. విశ్వామిత్రుడు సాధకుడు సాధన సంపత్తి పరుడైనపుడు సద్గురువు శిష్యున్ని వెదుక్కుంటూ వచ్చి, సాధకుడు జ్ఞానమార్గంలో వెళ్ళడానికి దారిచూపి, కరుణను ప్రసాదించేవాడు గురువు. విశ్వామిత్రుడు రామలక్ష్మణులను తనతో తీసుకుని వెళ్తూయుంటే దశరథుడు రామలక్ష్మణులను వదలి ఉండలేక మూర్ఛనొందుతాడు. అదే విధంగా కైకకు ఇచ్చిన వరం కారణంగా రామున్ని అరణ్యవాసంకు పంపే సందర్భంలో రామా రామా అంటూనే దశరథుడు మరణిస్తాడు. అనగా సాధకుడు ఇంద్రియనిగ్రహం సాధించి జ్ఞానమార్గాన్ని సాధిస్తున్నప్పుడు 'ఇంద్రియాలు' భ్రాంతి నశించడమే దశరథుని మరణం. రామలక్ష్మణులకు విశ్వామిత్రుడు 'బల' 'అతిబల' అనే విద్యలను ప్రసాదిస్తాడు. గురువు (విశ్వామిత్రుడు) రామునకు (సాధకునకు) మంత్రము, జపము, ధ్యానము, జ్ఞానసౌధాన్ని అధిరోహింప చేయడం ద్వారా ఆరూఢపరచడం, అస్త్రములు మంత్రాలకు, మంత్రాలు ఆలోచనలకు సంబంధించినవి. కావున గురువు 'సాధకునిలోని అర్హతను గ్రహించి అతనిలో సగంగా యున్న ఆనందజ్ఞానాంశను ధ్యాన మార్గంతో సంపూర్ణ ఆనందరూప జ్ఞానమార్గంలో పయనింపచేయడం ఇదే విశ్వామిత్రుడు. రామలక్ష్మణులకు 'బల' 'అతిబల' విద్యోపదేశం చేయడం. **(ఇంకా ఉంది)**

సకాలంలో స్పందించి పెను ప్రమాదాన్ని నివారించిన అచ్యుతాపురం సీఐ - త్రుటిలో తప్పిన భారీ అగ్నిప్రమాదం



అనకాపల్లి, అక్టోబర్ 19 (సత్యదీపిక ఉదయం బ్యూరో) – రాత్రి విధులు నిర్వహిస్తున్న పోలీసుల సమయస్ఫూర్తి, అప్రమత్తత కారణంగా ఓ లారీకి సంభవించాల్సిన పెను అగ్నిప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే, అచ్యుతాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) చంద్రశేఖర్ తమ సిబ్బందితో కలిసి రాత్రి గస్తీ విధుల్లో ఉండగా, తాళ్లపాలెం జంక్షన్ సమీపంలో తుని వైపు నుంచి అనకాపల్లి వైపు వెళ్తున్న ఓ ఉల్లి లోడు లారీ వీల్ డ్రమ్ జామ్ (సెజ్) అవ్వడం వల్ల వెనుక టైర్ల వద్ద ప్రమాద వశాత్తు నిప్పురవ్వలు ఎగిసిపడి మంటలు చెలరేగాయి. లారీ రన్నిం గ్‌లో ఉండడం, పొగలు మంటలు వెనుక భాగంలో ఉండటంతో ఆ విషయాన్ని వాహన డ్రైవర్ గమనించలేకపోయారు. దీన్ని తక్షణమే గమనించిన సీఐ చంద్రశేఖర్ మరియు సిబ్బంది వెనువెంటనే లారీని వెంబడించి అప్రమత్తం చేసి సురక్షితంగా నిలిపివేయించారు. అనం తరం లారీ డ్రైవర్, క్లీనర్‌లతో కలిసి పోలీసులు వెంటనే నీటిని చల్లి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. పోలీసులు సకాలంలో స్పందించి హెచ్చరించడం వల్ల లారీతో పాటు అందులోని విలువైన సరుకు పూర్తిగా దగ్ధం కాకుండా కాపాడగలిగారు. సరైన సమయంలో కాపాడి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూసినందుకు లారీ డ్రైవర్, సహాయకుడు పోలీసు అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రాత్రి గస్తీ విధుల్లో విశేష అప్రమత్తత కనబరిచి, సమయస్ఫూర్తితో పెను ప్రమాదాన్ని నివారించిన అచ్యుతాపురం సీఐ చంద్రశేఖర్ని,వారి పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యే కంగా అభినందించారు. ప్రజా రక్షణే ధ్యేయంగా అప్రమత్తంగా విధులు నిర్వహించే పోలీసుల సేవలు ప్రశంసనీయమని ఎస్పీ పేర్కొన్నారు.

గంజాయి అక్రమ రవాణాపై అనకాపల్లి జిల్లా పోలీసుల ఉక్కుపాదం - అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్



అనకాపల్లి , అక్టోబర్ 19 (సత్యదీపిక ఉదయం బ్యూరో) – నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి అనకాపల్లి జిల్లాలో గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడు తున్నారు. ఇందులో భాగంగా నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా సమర్థవంతంగా పనిచేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా మరియు) నర్సీపట్నం ఎస్డిపిఓ పి.శ్రీనివాస రావుకి అందిన విశ్వసనీయ సమా చారం మేరకు, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీఐ ఎల్.రేవ తమ్మ, ఎస్సై పి.రాజారావు మరియు వారి పోలీస్ సిబ్బంది ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. 19-10-2026 తేదీ ఉదయం సుమారు 07:30 గంటల సమయంలో, నర్సీపట్నం మండలం గబ్బాడ గ్రామ శివారు అడ్డదారుల్లో వాహనాలను తనిఖీ చేస్తుండగా, అనుమా నాస్పదంగా వస్తున్న ఒక ఎర్టిగా కారు మరియు దానికి పైలట్లుగా ఉన్న రెండు మోటార్ సైకిళ్లను అడ్డుకున్నారు. పోలీసుల తనిఖీల్లో కారులో అక్రమంగా తరలిస్తున్న 230 కేజీల గంజాయిని గుర్తించి, తరలిస్తున్న ఐదుగురు నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నారు. దీనిపై నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. నిందుతులు తమిళనాడుకు మరియు ఆంధ్ర అల్లూరి జిల్లాకు చెందిన వారీగా గుర్తించారు. ఏ-1 (శశికుమార్) తమిళ నాడుకు చెందిన ప్రధాన గంజాయి వ్యాపారి. ఏపీలోని ఏజెన్సీ మరియు ఒడిశా ప్రాంతాల నుంచి గంజాయి కొనుగోలు చేసి చెన్నై, కోయంబత్తూరు, తంజావూరులతో పాటు శ్రీలంకకు తరలించి చిన్న చిన్న ప్యాకెట్లుగా విక్రయిస్తూ భారీ లాభాలు గడించేవాడు. 2024లో పుదుక్కోట్టై జిల్లా జైలులో ఏ1,ఏ-3 (చంటిబాబు)లకు పరిచయం ఏర్పడింది. జైలు నుంచి బయటకు వచ్చాక వీరిద్దరూ సంప్రదించుకున్నారు. ఏ-3 తన స్నేహి తుడైన ఏ-2 (పాంగి సుబ్బారావు)తో కలిసి ఒడిశాలోని జంతాపాయి గ్రామంలో కిలో రూ.5,000/- చొప్పున 230 కేజీల గంజాయిని కొను గోలు చేసి జి.మాడుగుల మండలం అలగం గ్రామంలో దాచారు. 19-10-2026 తెల్లవారుజామున 10 ప్లాస్టిక్ గోనె సంచులలో నింపిన 230 కేజీల గంజాయిని ఎర్టిగా కారులో పెట్టుకుని, పోలీసుల నిఘా తప్పించేం దుకు ముందుగా రెండు మోటార్ సైకిళ్లతో పైలటింగ్ చేస్తూ వస్తుండగా గబ్బాడ గ్రామ శివార్లలో పోలీసులు పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు (మొత్తం విలువ సుమారు రూ.1,33,70,000/-) గంజాయి సుమారు 230 కేజీలు (విలువ రూ. 1,15,00,000/- మరియు రవాణాకు ఉపయోగించినా వస్తువులును స్వాధీనం చేసికున్నారు ఈ దాడిలో ప్రతిభ కనబరిచిన నర్సీపట్నం రూరల్ సీఐ శ్రీమతి ఎల్.రేవతమ్మ, ఎస్సై పి.రాజారావు, ఎస్సై పి.రామారావు, ఎస్సై వి.రిషికేశ్వరరావులతో పాటు హెడ్ కానిస్టేబుల్ కొండబాబు, కానిస్టేబుళ్లు నవీన్, శివ, సాయి, ఆదినారాయణ, స్పెషల్ పార్టీ పీసీలు చిన్నారావు, సంతోష్ మరియు హోంగార్డులు రాము, దేవేంద్రలను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు. జిల్లాలో గంజాయి సాగు, రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా విధంగా రాజకీయ నాయకులు ప్రజలు సహకరించాలి ... తూర్పుగోదావరి జిల్లా సౌత్ జోన్ డీఎస్పీ శివ ప్రియ



కడియం అక్టోబర్19(సత్య దీపిక ఉదయం స్టాఫ్ రిపోర్టర్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించే మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా జరిగేలా విధంగా ముందుగా శాంతి భద్రతలకు ఇగాతం కలగకుండా తూర్పుగోదావరి జిల్లా సౌత్ జోన్ డీఎస్పీ ఎ శివ ప్రియ, కడియం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ బి నాగ దుర్గ ప్రసాద్ , ఏ ఎస్ ఐ రమణ ఆధ్వర్యంలో కడియం మండలం లోని పోలింగ్ కేంద్రాల పటిష్ట బందోబస్తు ఏర్పాటు ముందుగా పరిశీలించారు. నేషనల్ హైవే రోడ్డుపై పొట్టిలంక జంక్షన్ వద్ద రాజమహేంద్రవైపు చెక్ పోస్ట్ ను ఏర్పాటుచేసి అక్రమ నగదు మద్యం రవాణా నియంత్రించడానికి ఏర్పాటు అనంతరం చెక్పోస్ట్ ను పర్యవేక్షించినారు.

సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో దళిత హైందవ చైతన్యం

దళిత హైందవ ఆడపడుచులకు పసుపు కుంకుమ చీర,గాజులు, పంపిణీ



గోకవరం, అక్టోబర్ 19 (సత్య దీపిక ఉదయం విలేకరి): సూర్య పీఠం ట్రస్టు ఫౌండర్ ట్రష్టి తోట సాయిబాబు ఆధ్వర్యంలో దళిత హైందవ చైతన్యమునకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీరలంకపల్లి గ్రామం దళిత వాడలో ఉన్న దళిత హిందూ బంధువులను సూర్య పీఠమునకు ఆహ్వానించి వారికి అతిథి సత్కారంలో భాగంగా భోజనానంతరము పసుపు కుంకుమతో గాజులు చీరలు సమర్పించారు. తదుపరి వారందరికీ సనాతన ధర్మ ప్రాథమిక సూత్రములపై అవగాహన ఏర్పరిచి సూర్యోపాసన విధా నాన్ని మహిమను వివరించి వారిలో హైందవ ధర్మ స్వరూపం పట్ల చైతన్యాన్ని కలుగజేశారు. ఈ సందర్భంగా తోట సాయిబాబా మాట్లాడుతూ సామాజిక జీవన శైలిలో కులాల మధ్య వైరుధ్యం ఉండవచ్చు గానీ వైషమ్యం ఉండకూడదని, హిందువు లందరూ తమదైన స్వధర్మాన్ని పాటించుకుంటూ సనాతన ధర్మ పరిరక్షణకు ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో సుంకర త్రిమూర్తులు,దోసపాటి సుబ్బారావు, పిల్లంగోరు పాపారావు,కొరిపిల్లి అప్పలస్వామి,కొత్తపల్లి సత్యనారాయణ, నంగినీడి రాంబాబు దేవిశెట్టి చక్రరావు పాల్గొన్నారు.

శ్రీ మాచరమ్మ తల్లి దేవి నవరాత్రులు.. భారీ అన్న సంతర్పణ



కడియం, అక్టోబర్19 (సత్య దీపిక ఉదయం స్టాఫ్ రిపోర్టర్) : కడియం మండలం మురమండ గ్రామంలో వేంచేసిన శ్రీ మాచరమ్మ తల్లి దేవి నవరాత్రులు పురస్కరించుకుని ఆదివారం శ్రీమాచరమ్మతల్లి అమ్మవారికి సారే ప్రసాదం రూపంలో గ్రామంలో భక్తులు ప్రతి సంవత్సరము నవరాత్రులు అష్టమి రోజు ఆదివారం అమ్మ వారికి సారే సమర్పించారు. ముందుగా డోలు సన్నాయి తో గ్రామం అంతా సార్ ఊరేగింపు చేసి శ్రీమాచరమ్మ తల్లి ఆలయమునకు వచ్చి అమ్మవారికి నాలుగోవసారి సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహించి మహా నైవేద్యం చెల్లించి అనంతరం పారాయణం భజ నలు లలిత సహస్ర నామములు మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ జానకిరామ మహిళా భజన సమాజం శ్రీ బాల సాయిమహిళ భజన సమాజం మహిళలు తదితర భక్తులు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాల స్వీకరించి అనంతరం ఆలయం వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాదం విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి వెంకట రామయ్య చౌదరి, మద్దిపాటి చిన్నారావు, చెరు కూరి హరే రాము,వైట్ల నరసింహమూర్తి, గద్దె వీర్రాజు శీను, భాస్కరరావు, జూస్తి సీతారామయ్య,నెక్కంటి సత్యనారాయణ, సోడే సుబ్బారావు గద్దె శ్రీను,మహేష్ భవాని బృందం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జ్యోతుల నవీన్ కు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, కన్నబాబు



గోకవరం, అక్టోబర్ 19 (సత్య దీపిక ఉదయం విలేకరి) : గోకవరం జడ్పీటీసీ అభ్యర్థిగా తమ కుటుంబం పేరు ఖరారు చేసినందుకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్‌లకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఇర్రిపాక గ్రామంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను, జగ్గంపేట టీడీపీ కార్యాలయంలో కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్‌ను కన్నబాబు మర్యాద పూర్వకంగా కలిసి తనకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటికీ కన్నబాబు జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసి పార్టీ కోసం నిలబడ్డారని గుర్తుచేశారు. ఆనాడు పార్టీకి అండగా నిలిచి, ఓటమి ఎదురైనా పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసిన ఆయన సేవలను గుర్తించి, ఈరోజు జడ్పీటీసీ అభ్యర్థిగా అవకాశం కల్పించినట్లు తెలిపారు.
పార్టీ కోసం కష్టపడే నాయకులకు తగిన గుర్తింపు, ప్రోత్సాహం ఉంటాయని ఈ సందర్భంగా నెహ్రూ పేర్కొన్నారు. తనపై నమ్మకంతో గోకవరం జడ్పీటీసీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్‌లకు కన్నబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ మండిగ గంగాధర్, రాజు చెరువు చైర్మన్ మండిగ బాలాజీ, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అల్లాడ అరుణ, జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ దిబ్బ శ్రీను నాగమణి, మలిరెడ్డి బుల్లి కృష్ణ, కృష్ణునిపాలెం స్కూల్ చైర్మన్ అమరాదొర, మండల తెలుగు రైతు సెక్రెటరీ బోలగుండ రాజారెడ్డి, గోకవరం మండల టిడిపి మీడియా కోఆర్డినేటర్ కొంగరపు రాజు, కృష్ణుని పాలెం గ్రామ యువత అధ్యక్షులు మేడిరాజు, గ్రామ ఐటీడీపీ చాంఎ ్లయన్ మండిగ కోదండ, తలాటి శివ బాబు తదితరులు పాల్గొన్నారు.

కోనసీమ జెడ్పీ చైర్మన్ రేసులో "కప్పల సుజాస్మిని"

రామచంద్రాపురం జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీల్ కుమార్తె



కొత్తపేట, అక్టోబరు 19 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) – డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిషత్ తొలి చైర్మన్ రేసులో రామచంద్రాపురం 13వ అదనపు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కప్పల సునీల్ కుమార్తె సుజాస్మిన్ ఉన్నారు.ఈ చైర్మన్ పదవి ఎస్సీ జనరల్ కు రిజర్వ్ అవుతుందని సునీల్ పేరు తెరపైకి వచ్చింది.అయితే ఎస్సీ మహిళకు కేటాయించడంతో సునీల్ విధ్యావంతురాలైన తన కుమార్తె పేరు తెరపైకి వచ్చింది. ఇరవై రెండేళ్ల సుజాస్మిని విశాఖపట్నం దామోదర సంజీవయ్య జాతీయ లా యూనివర్సిటీలో మరో రెండు నెలల్లో విద్యాభ్యాసం పూర్తి చేసుకుంటుంది.తెలుగుదేశం పార్టీ యువతకు, విద్యావంతులకు అవకాశం ఇస్తున్న నేపధ్యంలో ఈ అమ్మాయికి అవకాశం దక్కవచ్చనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఈ చైర్మన్ పదవికి టిడిపి అధిష్టానం ముగ్గురు పేర్లు పరిశీలిస్తుండగా అందులో సుజాస్మిని ముందు వరసలో ఉన్నట్లు సమాచారం. ఆలమూరుకు చెందిన సునీల్ న్యాయవాది వృత్తిలో అతి తక్కువ సమయంలోనే విశేష గుర్తింపు పొందారు. అలాగే తెలుగుదేశం పార్టీలో ఉంటూ పార్టీ కష్టకాలంలో అండగా నిలిచారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు ముఖ్య అనుచరుడుగా ఉన్నారు.గోదావరి మధ్యలో ద్వీపంలో ఉండే ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామానికి చెందిన సునీల్ ఎన్నో ఇబ్బందులను ఎదురించి ఆర్థికంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించుకున్నారు. అనేక మంది ప్రముఖ న్యాయవాదులు వద్ద శిక్షణ పొంది ఆ వృత్తిలో పటిష్టమైన అవగాహన తెచ్చుకున్నారు.ఆలమూరు కోర్టులో దశాబ్ద కాలంగా తిరిగి లేని ఆధిపత్యాన్ని సాధిస్తూ వచ్చారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రామచంద్రపురం 13వ అదనపు జల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాధ్యతలు చేపట్టి విశిష్ట సేవలు అందిస్తున్నారు. అనేక కేసులలో శిక్షలు వేయించడంతో ఆగష్టు 15 న ఉత్తమ సేవా పురస్కారాన్ని కూడా కలెక్టర్ మహేష్ కుమార్ చేతులమీదుగా అందుకున్నారు.అలాగే సేవా కార్యక్రమాలు చేపట్టడంలోనూ ముందుంటారు.చిన్న వయసులో ఆలమూరు బార్ అసోషియేషన్ అధ్యక్షుడిగా సునీల్ ఎన్నికయ్యారు.ఈయన కుమారుడు సందీప్ రాజ్ అమెరికాలో ఉద్యోగం చేస్తున్నారు. సునీల్ ఆర్థికంగా స్థిరపడ్డారు.
టిడిపి లీగల్ సెల్ లో కీలకంగా... తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ విభాగంలో సునీల్ కీలకంగా ఉన్నారు.తొలుత కొత్తపేట నియోజకవర్గ లీగల్ అధ్యక్షుడుగా పనిచేశారు. అలయ పదిహేను సంవత్సరాల క్రితం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులుగా పనిచేశారు. అనంతరం రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి పదవి చేపట్టారు. గత సార్వత్రిక ఎన్నికలలో అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ త్రి మెన్ కమిటీ సభ్యునిగా ఉన్నారు. ఇలా టిడిపి పార్టీలో పదవులు చేపడుతూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకు న్యాయపరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ వచ్చారు.అందుకునే ఈ కీలకమైన జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ భాద్యతలు అప్పగించారు. ప్రజల పక్షాన నిలిచే సునీల్ కుమార్తె సుజాస్మిని కు జెడ్పీ చైర్మన్ గా ఉంటే కూటమి ప్రభుత్వానికి కూడా మంచి గుర్తింపు వస్తుందని చెప్పవచ్చు.

దుబాయిలో ఘనంగా ఐపీసీ 20వ వార్షికోత్సవ వేడుకలు

- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు క్రైస్తవ పెంతెకోస్తు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ



దుబాయి, అక్టోబర్ 19 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన తెలుగు క్రైస్తవ పెంతెకోస్తు సంఘం (ఐపీసీ) 20వ వార్షికోత్సవ వేడుకలను దుబాయిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుబాయిలోని వివిధ క్రైస్తవ సంఘాల పాస్టర్లు, విశ్వాసులు, క్రైస్తవ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా భారతదేశం నుంచి విచ్చేసిన బ్రదర్ జేమ్స్ దైవవాక్య సందేశాన్ని అందించారు. సంఘ క్వయిర్, ఆర్కెస్ట్రా బృందాలు ఆలపించిన ఆధ్యాత్మిక గీతాలు సభికులను ఆకట్టుకున్నాయి. యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ. యేసురత్నం, కార్యదర్శి బ్రదర్ స్టీఫెన్ డేనియల్, సీనియర్ పాస్టర్ గొల్ల ఎలీషా తదితరులు పాల్గొని సంఘానికి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సంఘ సేవలకు ప్రత్యేక గుర్తింపు – ఐపీసీ సంఘాన్ని వ్యవస్థాపకులు ఇంజేటి జయంతి బాబు, పాస్టర్ బుంగ డేవిడ్ తంబీ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలపాటు నడిపించారు. అనంతరం పాస్టర్ బుంగ డేవిడ్ లివింగ్‌స్టన్, పాస్టర్ పమ్మీ రాజీవ్ పాల్ సంఘ నిర్వహణ బాధ్యతలను కొనసాగిస్తూ సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా బ్రదర్ పమ్మీ ప్రసన్న సంఘ వార్షిక నివేదికను వివరించారు. దుబాయిలో సంఘాలను కష్టపడి నడిపించి, అనంతరం భారతదేశానికి తిరిగి వెళ్లిన పాస్టర్ల సేవలను గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. వారికి ఆర్థిక సహాయ సహకారాలు అందించేందుకు సంఘ సభ్యులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.
పలువురు ప్రముఖుల హాజరు – ఈ కార్యక్రమానికి పాస్టర్ బుంగ డేవిడ్ లివింగ్‌స్టన్, పాస్టర్ పమ్మీ రాజీవ్ పాల్ అధ్యక్షత వహించారు. దుండి శ్రీను, పమ్మీ రాజశేఖర్, దీపాటి భరత్, గొల్లమందల పాల్ బాబు, గెడ్డం సురేష్ తదితరులు పాల్గొన్నారు. యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్‌కు చెందిన పాస్టర్లు, దుబాయిలోని వివిధ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన తెలుగు క్రైస్తవులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భారతదేశం నుంచి విచ్చేసిన రన్ ఫర్ జీసస్ కో-ఆర్డినేటర్ డా. శేఖర్ బాబు సైతం ఈ వేడుకల్లో పాల్గొన్నారు. దైవస్తుతి, ఆధ్యాత్మిక సందేశాలు, సంఘ ఐక్యత, సేవా కార్యక్రమాల ప్రాధాన్యతను చాటుతూ ఐపీసీ 20వ వార్షికోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి.

పలాస-కాశీబుగ్గ అభివృద్ధే లక్ష్యం.. గంగాభవాని గెలుపే ధ్యేయం!



పలాస, అక్టోబర్19 (సత్య దీపిక ఉదయం బ్యూరో) – పలాస – కాశీబుగ్గ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరఫున బరిలో నిలిచిన వజ్జ గంగాభవానికి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష బీ--ఫారం అందజేశారు. ఈ సందర్భంగా గంగాభవానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణ అభివృద్ధి, ప్రజాసంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని గౌతు శిరీష పేర్కొన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, మురుగునీటి కాలువలు, వీధిదీపాలు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. పలాస –కాశీబుగ్గ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రతి వార్డులోని సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణ అభివృద్ధి, ప్రజాసంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రజలతో మమేకమై ముందుకు సాగాలని సూచించారు. వజ్జ గంగాభవాని విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని గౌతు శిరీష కోరారు. ప్రజలు తమపై ఉంచే నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పలాస--కాశీబుగ్గ సమగ్రాభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

నాడు చెప్పాం... నేడు చేస్తున్నాం... ఇదీ కూటమి ప్రభుత్వం సత్తా : ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



కొత్తపేట,అక్టోబరు 19 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) – ఎన్నికల ముందు అభివృద్ధి, సంక్షేమం కోసం ఏం చెప్పామో, అదే ఇప్పుడు చేసి చూపిస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో చెప్పాం...చేస్తున్నాం... కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 19 నుండి 27వ తేదీ వరకు నిర్వహించనున్న చెప్పాం.. చేస్తున్నాం..క్షేత్రస్థాయి ప్రచార కార్యక్రమాన్ని కొత్తపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే పోస్టర్ ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట ఇచ్చాం..నిలబెట్టుకుంటున్నామని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను తూ.చ. తప్పకుండా అమలు చేస్తుందన్నారు. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ వంటి దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న కీలక హామీలను నెరవేర్చాలన్నారు. ఇదే కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. నియోజకవర్గ పరిధిలో ఈరోజు నుండి ఇంటింటి ప్రచారం, కరపత్రాల పంపిణీ ప్రారంభించామన్నారు. ఈ స్థానిక ఎన్నికలలో కూటమి పార్టీల అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మై టీడీపీ యాప్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. మిగిలిన హామీలను కూడా నెరవేర్చి మెరుగైన ఆంధ్రప్రదేశ్ ను నిర్మించడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనే భరోసాను ప్రజలకు కల్పించడమే ఈ "చెప్పాం.. చేస్తున్నాం" ప్రచారం ముఖ్య ఉద్దేశం అని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.

హృద్యంగా అలరిస్తున్న ఓ కోయిల 'నా హృదయవీణ...'



విజయవాడ, అక్టోబర్19 (సత్య దీపిక ఉదయం బ్యూరో) –
"మన హృదయం ఒక వీణ అయితే...
ఆ వీణలోని ప్రతి తంత్రినీ తాకే వారు ఎవరు?
మన ఆశగా... శ్వాసగా... ధ్యాసగా మారిన భగవంతునికి
మన జీవితాన్నే ఒక గీతంగా సమర్పిస్తే...
ఆ గీతం ఎలా ఉంటుందో తెలుసా?"
అదే..."నా హృదయ వీణ..."
ఇది ఒక పాట కాదు...
ఒక జీవన సమర్పణ!
ఒక స్వరం కాదు...ఒక హృదయార్పణ!
కవి, రచయిత, గాయకుడు, సంగీత దర్శకుడు బ్రదర్. జి. నవీన్ తన జీవిత అనుభవాల సాక్ష్యంగా ఆలపించిన "కన్నీటి అభిషేకం" ఎన్నో హృదయాలను తాకి, ఆదరణతో ఆధ్యాత్మికత వైపు నడిపించింది.
అదే స్ఫూర్తితో...తన జీవన సమర్పణను"నా హృదయ వీణ..."గా హృదయ లోతుల్లోంచి పెల్లుబికిన
మధుర స్వరాలతో రూపొందించి విడుదల చేసారు. నవీన్ రచన, స్వరరచన, సంగీతం సమకూర్చిన ఈ గీతాన్ని ప్రఖ్యాత గాయని శ్రీమతి డి. సురేఖామూర్తి హృద్యంగా ఆలపించగా పాడుతా తీయగా మిత్ర బృందం వాద్య సహకారం అందించారు. ఈ పాట విడుదలై



అనేక హృదయాలను హత్తుకుంటుంది. ఆ హృదయ వీణను మీటిన స్వరాన్ని చూడాలనుకుంటే "ఓ కోయిలా నవీన్" యూట్యూబ్ ఛానెల్ లో మీరూ వీక్షించవచ్చు.

జనసేన పార్టీకి రాజీనామా చేసిన ఆరేటి మురళి



మలికిపురం, అక్టోబరు 19 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) – జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నాయకుడు ఆరేటి మురళీకృష్ణ జనసేన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు పార్టీ మలికిపురం మండల అధ్యక్షులు మల్లిపూడి సత్తిబాబుకు తెలిపారని మురళీకృష్ణ అన్నారు. మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురంలోని మురళి ఇంటి వద్ద సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ 2009 నుండి పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశామని ప్రస్తుతం పార్టీలో పరిస్థితులు తనకు నచ్చడం లేదని,పార్టీ నిర్ణయాలు కూడా సరైనవి కాకపోవడం వల్ల పార్టీ నుండి బయటకు వస్తున్నట్లు ఆయన తెలిపారు.తాను పార్టీకి రాజీనామా చేయడం వల్ల పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు.








ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు

- చైర్మన్‌గా భట్టి విక్రమార్క, సభ్యురాలిగా మంత్రి సీతక్క నియామకం- గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర సమీక్షలు.. జల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం



హైదరాబాద్, అక్టోబర్ 19,సత్యదీపిక ఉదయం :

రాష్ట్రంలో కరువు, ఎల్‌నినో పరిస్థితులను సమీక్షించి, వాటిని ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలను సిఫారసు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీలో చైర్మన్‌గా భట్టి విక్రమార్క, సభ్యులుగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, నియమితులయ్యారు.ఈ మేరకు ప్రభుత్వం జీఓ ఆర్టీ నంబర్ 1523ను జారీ చేసింది.

మిగితా...8లో

పాత్రికేయుల హక్కుల పరిరక్షణకు ఐజేయూ పోరాటం.. సోమ సుందర్

మంచిర్యాల,అక్టోబర్ 19, సత్యదీపిక ఉదయం :

జర్నలిస్టుల సంక్షేమం, రక్షణ కోసం పార్లమెంటులో ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ ఐజేయు ప్రధాన కార్యదర్శి సోమ సుందర్ డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నార్త్ ఇన్ హోటల్‌లో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల కోసం ఐజేయూ అనేక ఉద్యమాలు చేపట్టిందన్నారు. వార్తల సేకరణకు వెళ్లే పాత్రికేయులపై పోలీసుల దాడులు, అక్రమ కేసులు నమోదు చేయడం ఖండనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరికీ ఉచిత వైద్యం అందించేందుకు ఆరోగ్య కార్డులు మంజూరు చేయడంతోపాటు ఇళ్ల స్థలాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రూపిరెడ్డి ప్రకాశ్‌రెడ్డి, ఐజేయూ కౌన్సిల్ సభ్యుడు కేశెట్టి వంశీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్‌రెడ్డి పింగిళి, రాజుతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.





మంచిర్యాల బ్యూరో/చెన్నూర్, అక్టోబర్ 19,సత్యదీపిక ఉదయం :

చెన్నూర్ పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో 15వ వార్డులో అభివృద్ధి

చెన్నూర్ పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో
అభివృద్ధి చేస్తాం

పనులకు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించడం అభినందనీయమని, ప్రజల సహకారంతోనే అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయగలమని తెలిపారు. డి.ఎం.ఎఫ్.టి. నిధుల ద్వారా 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, రోడ్డు విస్తరణలో భాగంగా దుకాణాలు కోల్పోయిన వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా 70 షాపులను కేటాయించేందుకు చర్యలు చేపట్టాలని, స్లాట్‌ల వారీగా కేటాయింపు ప్రక్రియను నిర్వహించి 3, 4 నెలలలో పూర్తి చేయాలని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, లారీల రాకపోకల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా బైపాస్ రహదారి నిర్మాణానికి 1 కోటి 60 లక్షల రూపాయలతో పనులు చేపట్టే అంశాన్ని పరిశీలించి, పట్టణాన్ని ఆధునికంగా తీర్చిదిద్దేందుకు రహదారులు, డ్రైనేజీలు, మార్కెట్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గోదావరి పుష్కరాల సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు, అభివృద్ధి పనుల కోసం 6 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్‌లోని శివాలయ అభివృద్ధికి 17 కోట్ల రూపాయలతో పనులు చేపట్టే అంశాన్ని పరిశీలించడం జరుగుతుందని, పుష్కరాలకు వచ్చే భక్తులకు, స్థానిక ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. (మిగితా..8)

- చెన్నూర్ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించడం అభినందనీయం - రోడ్డు విస్తరణలో భాగంగా దుకాణాలు కోల్పోయిన వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా 70 షాపులను కేటాయించేందుకు చర్యలు - మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది - శివాలయ అభివృద్ధికి 17 కోట్ల రూపాయలతో పనులు చేపట్టే అంశాన్ని పరిశీలన - వర్షపు నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలి - విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుంది - రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

ప్రజావాణి దరఖాస్తులను
త్వరితగతిన పరిష్కరించాలి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాజర్షి షా

అదిలాబాదు ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :





ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను గుర్తించి, సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు సత్వర న్యాయం అందించాలన్నారు.ప్రజావాణిలో విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి పలువురు తమ వినతులను కలెక్టర్‌కు సమర్పించారు.అనంతరం ఈ నెల 26న జోడేఘాట్‌లో నిర్వహించనున్న కొమురం భీం వర్ధంతి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ నిర్వాహకులు ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయడమే
పోలీసుల లక్ష్యం

- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

గోదావరిఖని,సత్యదీపిక ఉదయం :



ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించి, బాధితులకు తక్షణ భరోసా కల్పించడమే పోలీస్ శాఖ లక్ష్యమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజావాణి" కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి,వారి సమస్యలను ఓపికగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడైనా సీపీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, ఆపదలో ఉన్న వారికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

మిగితా.8లో

ప్రజావాణి దరఖాస్తుల సత్వర పరిష్కారానికి
జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు
అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

మంచిర్యాల ప్రతినిధి,
అక్టోబర్ 19, సత్యదీపిక ఉదయం :

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తుల స్వీకరించారు. కన్నెపల్లి మండలం రెబ్బెన గ్రామ ఉపసర్పంచ్ అన్నారపు ప్రశాంత్ గ్రామంలో జరుగుతున్న అధికార దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన పప్పు అనూష తాను ఎ ఎన్ ఎం, జి ఎన్ ఎం పూర్తి చేశానని, తన భర్త, కొడుకు సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్నారని, కుటుంబ పోషణకు ఇబ్బందిగా ఉందని, మానవతా దృక్పథంతో తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన వల్లభనేని బాబురావు తనకు గ్రామంలో గల భూమికి సంబంధించి హద్దురాయి తొలగించి, తిరిగి ఏర్పాటు చేయుటలో తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన దగమ లక్ష్మి తనకు మంచిర్యాల మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని, కానీ తనకు చెందిన భూమి క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో ఉందని, ఇట్టి ఇందిరమ్మ ఇంటిని క్యాతనపల్లి మున్సిపాలిటీకి బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 13 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో





చర్యలు తీసుకుంటామని తెలిపారు.జి.ఓ. నం.59 క్రింద పెండింగ్‌లో ఉన్న 4 వేల 282 దరఖాస్తులు, జి.ఓ. నం. 76 క్రింద పెండింగ్‌లో ఉన్న 727 దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా అధికారుల బృందాలు, మండల స్థాయి అధికారుల సమన్వయంతో దరఖాస్తుల పరిశీలన, క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. జి.ఓ. నం. 59కు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన సమయంలో తహసిల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ ఐ), గ్రామ పంచాయతీ అధికారి (జి పి ఓ) సంబంధిత రికార్డులతో క్షేత్రస్థాయికి వెళ్లాలని, 500 చదరపు గజాల లోపు విస్తీర్ణంలో ఉండి, నిర్మాణాలు ఉన్న స్థలాలకు సంబంధించిన నిబంధనలను అనుసరించి పరిశీలన చేపట్టాలని, సంబంధిత యజమానిని నిర్మాణంతో సహా ఫొటో తీసి, దరఖాస్తులోని నిర్దేశిత కాలమ్ లను పూర్తిగా నమోదు చేసి ఆన్‌లైన్‌లో సమర్పించాలని తెలిపారు. ఈ ప్రక్రియలో ఏవైనా సందేహాలు ఉంటే రాజస్వ మండల అధికారి/ సబ్ కలెక్టర్‌ను సంప్రదించాలని తెలిపారు. 22-ఏ జాబితాకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు ప్రజల సమస్యలు, ఫిర్యాదులను 9492123642 వాట్సాప్ నంబర్ ద్వారా స్వీకరించడం జరుగుతుందని, ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్నారని, వివిధ శాఖలకు అందిన ఫిర్యాదులను అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించి పరిష్కరించాలని సూచించారు. ఇన్‌చార్జి మంత్రి ఈ ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించే అవకాశం ఉన్నందున అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజావాణి, జిల్లా ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులను ప్రతి వారం పెండింగ్ లో లేకుండా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 17వ తేదీ వరకు వాట్సాప్ ద్వారా 110 దరఖాస్తులు అందాయని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామనితెలిపారు.న్యాయస్థానాలను ఆశ్రయించలేని, ఆర్థికంగా వెనుకబడిన పేదలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చేయూత పథకానికి సంబంధించిన దరఖాస్తులు మున్సిపల్ కమిషనర్ల వద్ద పెండింగ్‌లో ఉన్న వాటిని వెంటనే పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా, పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చెట్ల కొమ్మల్లో చిక్కుకున్న విద్యుత్
వైర్లు.. ప్రమాదకర పరిస్థితి!

పెంచికల్‌పేట్, సత్యదీపిక ఉదయం :

పెంచికల్‌పేట్ మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు సమీపంలో చెట్ల కొమ్మల మధ్య విద్యుత్ వైర్లు చిక్కుకుని ఉండటం ప్రమాదకరంగా మారింది. రహదారి పక్కన చెట్లు, పొదలు ఏపుగా పెరగడంతో విద్యుత్ తీగలు వాటి మధ్య కనిపిస్తున్నాయి. ఈ మార్గంలో నిత్యం ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి చెట్ల కొమ్మలను తొలగించి, విద్యుత్ వైర్లను సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



విజయదశమి వేడుకల భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన పోలీస్ కమిషనర్

- ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



గోదావరిఖని,సత్యదీపిక ఉదయం :

గోదావరిఖని సింగరేణి జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న విజయదశమి వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులతో కలిసి భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.విజయదశమి వేడుకల్లో భాగంగా రావణ కటౌట్ దహనం,క్రాకర్ షో, సినీ కళాకారుల

మిగితా.9లో

జర్నలిస్టు వడ్డూరి మృతికి
టీడబ్ల్యూజేఎఫ్ సంతాపం
-నివాళులర్పించిన
రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

హైదరాబాద్, అక్టోబర్ 19, సత్యదీపిక ఉదయం :

అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటు తో మరణించిన సీనియర్ జర్నలిస్టు వడ్డూరి శ్రీనివాసరావు భౌతిక కాయానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య నివాళులర్పించారు. సోమవారం మధ్యాహ్నం శ్రీనివాసరావు భౌతిక కాయానికి నాగోల్ స్మశాన వాటిలో అంత్యక్రియలు జరిగాయి.



అంత్యక్రియలకు హాజరైన మామిడి సోమయ్య శ్రీనివాసరావు భౌతిక కాయం పై పూలమాల ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతో పాటు ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్ కూడా శ్రీనివాసరావు కు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను మామిడి సోమయ్య పరామర్శించి ఓదార్చారు. నలభై ఏళ్ళుగా జర్నలిజం వృత్తిలో కొనసాగిన వడ్డూరి శ్రీనివాసరావు చివరిదాకా వృత్తిని నమ్ముకొని, నీతి నిజాయితీతో జీవించారని మామిడి సోమయ్య పేర్కొన్నారు. పలు ప్రధాన పత్రికల్లో సబ్ ఎడిటర్, సీనియర్ సబ్ ఎడిటర్ గా నిబద్ధతతో పని చేసిన శ్రీనివాసరావు మరణం మీడియా రంగానికి, జర్నలిజానికి తీరని లోటు అని అన్నారు. శ్రీనివాసరావు జర్నలిస్టుగా నలభై ఏళ్ళు పనిచేసినా ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఇంటి స్థలం పొందలేకపోయారని, ఇంటి స్థలం కల నెరవేరకుండానే చనిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికంలో ఉన్న శ్రీనివాసరావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

మందమర్రి ఏరియాలో ఘనంగా సింగరేణి బతుకమ్మ సంబరాలు
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక.

మందమర్రి , అక్టోబర్ 19, సత్య దీపిక ఉదయం:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మందమర్రి సింగరేణి ఏరియాలో ఘనంగా నిర్వహించారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని, రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ ఆడిపాడుతూ పండుగ సంబరాలను అంబరాన్నంటేలా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, సేవా సమితి అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, ప్రకృతిపై మనకున్న



ప్రేమకు ప్రతీక అని పేర్కొన్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, సంప్రదాయబద్ధంగా పూజించడం మన సంస్కృతిలోని ప్రత్యేకతను చాటుతుందన్నారు. తరతరాలుగా వస్తున్న ఇలాంటి పండుగలను ఘనంగా నిర్వహించడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించవచ్చని తెలిపారు. అలాగే విజయదశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ సత్యం, ధర్మం, న్యాయం మార్గంలో నడవాలని సందేశమిస్తుందని పేర్కొన్నారు. దసరా పండుగ ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందం, విజయాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. సింగరేణి కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, సంస్థ మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు.సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా, ఉద్యోగుల సంక్షేమానికి, వారి కుటుంబాల్లో సాంస్కృతిక ఐక్యతను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. బతుకమ్మ పాటలు, మహిళల ఆటపాటలతో వేడుకల ప్రాంగణం సందడిగా మారింది. తెలంగాణ పండుగల వైభవాన్ని ప్రతిబింబించిన ఈ సంబరాలు సింగరేణి కుటుంబ సభ్యుల్లో ఆనందోత్సాహాలను నింపాయి.



చెన్నూర్ పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తాం
- చెన్నూర్ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించడం అభినందనీయం - రోడ్డు విస్తరణలో భాగంగా దుకాణాలు కోల్పోయిన వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా 70 షాపులను కేటాయించేందుకు చర్యలు - మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది - శివాలయ అభివృద్ధికి 17 కోట్ల రూపాయలతో పనులు చేపట్టే అంశాన్ని పరిశీలన - వర్షపు నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలి - విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుంది- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

మొదటి పేజీ తరువాయి...





పట్టణంలోని అన్ని వార్డులలో సి.సి. డ్రైనేజీల నిర్మాణం చేపట్టి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం 20 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాన్‌వెజ్ మార్కెట్, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ముదిరాజ్, మైనారిటీ, గౌడ తదితర వర్గాలకు అవసరమైన కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, సోమనపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటుకు 200 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం అల్పాహారం అందించే పథకం అమలవుతుందని, విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, చదువుపై ఏకాగ్రత పెంపొందించేందుకు ఈ పథకం దోహదపడుతుందని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత సమయంలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి తీసుకురావాలని



తెలిపారు. పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు.పట్టణంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి క్యాజువాలిటీ విభాగం, అత్యవసర వైద్య సేవల నిర్వహణ, రోగులకు అందిస్తున్న చికిత్స అంశాలను పరిశీలించి, సిబ్బంది హాజరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు, వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆసుపత్రిలో రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సదుపాయాలు కల్పించాలని తెలిపారు. వైద్యులు సమన్వయంతో విధులు నిర్వహించాలని, ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వైద్య పరికరాల వివరాలను తెలుసుకుని, వాటిని సమకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని, అత్యవసర వైద్య సేవలకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన వైద్యం అందేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతతో పని చేయాలని, రోగులకు అవసరమైన వైద్య సదుపాయాలను మెరుగుపరుస్తూ, ఆసుపత్రి అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఆసుపత్రిలోని ఆర్.ఓ. ప్లాంట్‌ను పరిశీలించి, రోగులు, వారి సహాయకులకు శుద్ధి చేసిన త్రాగునీటిని అందించాలని, ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రతను పాటిస్తూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు.పట్టణంలోని మధన పోచమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నూతన కమిటీ చైర్ పర్సన్ సతీష్, పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మల్లికార్జున్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ, డి.సి.హెచ్.ఎస్. డా. కోటేశ్వర్ రావు, ఆసుపత్రి పర్యవేక్షకులు డా. సత్యనారాయణ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు
చైర్మన్‌గా భట్టి విక్రమార్క, సభ్యురాలిగా మంత్రి సీతక్క నియామకం
గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర సమీక్షలు.. జల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం

మొదటి పేజీ తరువాయి...

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా మంత్రి సీతక్క అధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ ముందస్తు చర్యలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి, భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి సరఫరా, నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.తాగునీటి భద్రతతో పాటు జల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కీలకంగా వ్యవహరిస్తోంది. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఇంకుడు గుంతలు, పంట గుంతలు, ఊట కుంటల నిర్మాణం, నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తోంది. నీటి


GOVERNMENT OF TELANGANA
ABSTRACT
GENERAL ADMINISTRATION (CABINET) DEPARTMENT
G.O.Rt.No.1523 Dated: 19.10.2026
ORDER:
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
SANJAY JAJU
CHIEF SECRETARY TO GOVERNMENT
SECTION OFFICER

వనరులను సంరక్షించడం, వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా భవిష్యత్తులో తాగునీటి కొరతను తగ్గించేందుకు చర్యలు చేపడుతోంది.గ్రామీణ ప్రాంతాల్లో వేసవికి ముందే నీటి సమస్యలను గుర్తించి పరిష్కరించడం, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడం, ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందేలా చూడటంలో శాఖ సమన్వయంతో పనిచేస్తోంది.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చైర్మన్‌గా వ్యవహరించే ఈ కేబినెట్ సబ్ కమిటీలో మంత్రి సీతక్కతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించి, సంబంధిత శాఖలకు అవసరమైన ఆదేశాలు జారీ చేయడంతో పాటు తదుపరి చర్యలపై ప్రభుత్వానికి సిఫారసులు చేయడం ఈ కమిటీ ప్రధాన బాధ్యత.

బాధితులకు న్యాయం చేయడమే
పోలీసుల లక్ష్యం
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

మొదటి పేజీ తరువాయి..

ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి పలు ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులపై వెంటనే స్పందించిన పోలీస్ కమిషనర్, సంబంధిత స్టేషన్ హౌస్ అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. చట్ట పరిధిలోని ప్రతి ఫిర్యాదుపై ఎలాంటి జాప్యం లేకుండా, పారదర్శకంగా విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.మహిళలు, వృద్ధులు, చిన్నారులకు సంబంధించిన ఫిర్యాదులపై అత్యంత సున్నితంగా, మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.



జర్నలిస్టులపై దాడి ఆరోపణలపై
సమగ్ర విచారణ జరపాలి
- బాధ్యులుగా తేలిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- జిల్లా ఎస్పీకి టీఎంఎస్‌పీజెఏ రాష్ట్ర అధ్యక్షుడు కుడుతాడి బాపురావు వినతి

రాజన్న సిరిసిల్ల ,సత్యదీపిక ఉదయం :

గంభీరావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరు జర్నలిస్టులు పోతూరి శేఖర్, రాతిపల్లి సంపత్‌లపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారనే ఆరోపణలపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ చేపట్టి సంబంధిత పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మీడియం స్మాల్ డైలీ అండ్ పీరియాడికల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, టిడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితేకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా బాపురావు మాట్లాడారు.వార్తా కథనాలు ప్రచురించారనే కారణంతో జర్నలిస్టులను అదుపులోకి తీసుకుని శారీరకంగా హింసించారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు ప్రజా సమస్యలను



వెలుగులోకి తీసుకురావడం, అధికార యంత్రాంగం పనితీరుపై ప్రశ్నించడం, ప్రజలకు వాస్తవాలను తెలియజేయడం తమ వృత్తిలో భాగమని తెలిపారు. వార్తా కథనాలపై అభ్యంతరాలు ఉంటే చట్టబద్ధమైన మార్గాల్లో స్పందించాలే తప్ప, భౌతిక దాడులు లేదా వేధింపులకు పాల్పడటం సమర్థనీయం కాదన్నారు.జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారనే ఆరోపణలు రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛ,పౌరుల హక్కులు, ప్రజాస్వామ్య విలువలకు సంబంధించిన కీలక అంశమని పేర్కొన్నారు. పోలీసులపై వచ్చిన ఆరోపణలను తేలికగా తీసుకోకుండా,బాధితుల వాంగ్మూలాలు, అందుబాటులో ఉన్న వైద్య నివేదికలు, సంబంధిత రికార్డులు,ఇతర ఆధారాలను పరిశీలించి వాస్తవాలను వెలికితీయాలని కోరారు.విచారణ ఎలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా నిష్పక్షపాతంగా సాగాలని స్పష్టం చేశారు.ఈ ఘటనపై జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే విచారణకు ఆదేశించి, వేములవాడ డీఎస్పీని విచారణ అధికారిగా నియమించడం, ఆరోపణలు ఎదుర్కొంటున్న గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్‌ను ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేసి, అనంతరం సస్పెండ్ చేయడం స్వాగతించదగ్గ చర్యలని బాపురావు పేర్కొన్నారు. అయితే, ప్రాథమిక చర్యలతోనే వ్యవహారం ముగియకూడదని,విచారణలో వెల్లడయ్యే వాస్తవాల ఆధారంగా బాధ్యులపై శాఖాపరమైన చర్యలతో పాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.జర్నలిస్టులు తమ వృత్తి నిర్వహణలో భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా పనిచేసే వాతావరణాన్ని పోలీసు యంత్రాంగం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికేయులపై ఒత్తిళ్లు, బెదిరింపులు, వేధింపులు చోటుచేసుకోకుండా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని సూచించారు. వార్తా కథనాల్లో తప్పులు ఉన్నాయని భావిస్తే వివరణ కోరడం, ఖండన ఇవ్వడం, చట్టబద్ధమైన పరిష్కారాలను ఆశ్రయించడం వంటి మార్గాలు ఉన్నాయని గుర్తుచేశారు.ఈ నేపథ్యంలో జర్నలిస్టులపై జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం చేయాలని బాపురావు జిల్లా ఎస్పీని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు శాఖ తగిన చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టుల హక్కులకు రక్షణ కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించారని ఈ విషయంపై విచారణ కొనసాగుతుందని విచారణ అనంతరం సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కరుణాకర్ రావు, వేములవాడ నియోజకవర్గం అధ్యక్షులు భిక్షపతి, కార్యదర్శి వేణు,జిల్లా నాయకులు ప్రసాద్, మధు, టీఎంఎస్‌పీజెఏ రాష్ట్ర నాయకులు మిట్టపల్లి సురేందర్ తదితరులు ఉన్నారు.

మందమర్రి శివారులో పేకాట స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

- ఆరుగురు అరెస్ట్.. రూ.86,230 నగదు, 6 సెల్‌ఫోన్లు,ఒక బైక్ స్వాధీనం



మందమర్రి,సత్యదీపిక ఉదయం :

మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని మందమర్రి శివారులో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో నార్కోటిక్ టీమ్/టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ దీకొండ రమేష్, ఆర్ఎస్ఐ ప్రవీణ్ మరియు సిబ్బంది కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని,వారి వద్ద నుంచి రూ.86,230 నగదు,6 సెల్‌ఫోన్లు, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.అదుపులోకి తీసుకున్న వారి వివరాలు వడ్డే కుమార్ ,దురిశెట్టి శ్రీనివాస్,కర్ణ వెంకటేష్ ,సల్లు సతీష్ , సల్ల సాధానందం ,కొట్టే కిషోర్‌లను అదుపులోకి తీసుకున్న ఆరుగురిని, స్వాధీనం చేసుకున్న నగదు,సెల్‌ఫోన్లు, బైక్‌తో సహా తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మందమర్రి పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

ప్రజావాణిలో ఖాళీ కుర్చీలు.. అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం...!



తాండూరు,అక్టోబర్19, సత్యదిపిక ఉదయం

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటికి పరిష్కారం చూపించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం తాండూరు మండలంలో నామమాత్రంగా మారిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు గైర్హాజరు కావడంతో ప్రజావాణి లక్ష్యం నీరుగారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సోమవారం తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కొన్ని శాఖలకు చెందిన అధికారులు మాత్రమే హాజరయ్యారు. మిగత శాఖల అధికారులు హాజరుకాలేదని సమాచారం. దీంతో ప్రజల ఫిర్యాదులను స్వీకరించాల్సిన కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి.ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికే అధికారులు హాజరుకాకపోవడం పట్ల స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల గోడు వినాల్సిన అధికారులే అందుబాటులో లేకపోతే తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించే కార్యక్రమానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వకపోవడం ప్రజల పట్ల వారి నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని విమర్శిస్తున్నారు.ప్రజావాణికి గైర్హాజరైన అధికారుల తీరుపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా ప్రజావాణి కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేలా చర్యలు చేపట్టి, అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని కోరుతున్నారు. ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపించేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కాగ ప్రజావాణిలో రెవిన్యూకు సంబంధించిన ఒక్క అర్జీ మాత్రమే వచ్చినట్లు అధికారులు తెలిపారు.

దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కలెక్టర్ రాజర్షి షా

- ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలి



అదిలాబాదు టౌన్,సత్యదీపిక ఉదయం :

దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదిలాబాద్ గ్రామీణ మండలం రాంపూర్ గ్రామంలో భువనేశ్వరి వేద జ్యోతిష విద్యాపీఠం ఆధ్వర్యంలో శ్రీ దుర్గామాత ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఆయనకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.ఆలయంలో నిర్వహించిన హోమం, ప్రత్యేక పూజల్లో కలెక్టర్ పాల్గొని వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు పూర్ణాహుతి సమర్పించారు. అనంతరం నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించగా, వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవరాత్రి ఉత్సవాలు గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని, భక్తిభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. శ్రీ దుర్గామాత ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. పంటలు సమృద్ధిగా పండి రైతులు సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చికిలి వెంకటేష్ శాస్త్రి, చికిలి అగస్టా శాస్త్రి, వాసిష్ట శాస్త్రి, బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, ఎల్.టీ. బోజారెడ్డి, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజయదశమి వేడుకల భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన పోలీస్ కమిషనర్

- ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

మొదటి పేజీ తరవాయి...

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా రూట్ క్లియరెన్స్, వాహనాల పార్కింగ్‌కు తగిన ఏర్పాట్లు చేయాలని, వీఐపీల రాకపోకలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డికి ఆదేశించారు.కార్యక్రమం పూర్తయ్యే వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.

గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాటు

పెంచికల్ పేట్, సత్యదీపిక ఉదయం :

సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పెంచికల్‌పేట్ మండలంలోని దరోగపల్లి, ఎలుకపల్లి గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాట్లకు గ్రామ సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ



తీసుకున్నారు. దరోగపల్లి గ్రామ సర్పంచ్ బొట్టుపల్లి కృష్ణవేణి ఆదేశాల మేరకు యువ నాయకుడు హరీష్ పలు వార్డుల్లో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయించారు. అలాగే ఎలుకపల్లి గ్రామంలో దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా సర్పంచ్ భక్తు రామచందర్ ప్రత్యేక చొరవతో గ్రామ వీధులన్నింటిలో వీధి దీపాలు ఏర్పాటు చేశారు. పండుగ వేళ మహిళలు, యువత, గ్రామ ప్రజలు బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొనేలా గ్రామ వీధులను వెలుగులతో నింపేందుకు చర్యలు చేపట్టారు. పండుగ సందర్భంగా గ్రామాల్లో విద్యుత్ లైట్ల ఏర్పాట్లపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బీసీల ఐక్యతే బలం.. రాజ్యాధికారమే లక్ష్యం!

- ఈ నెల 22న మంచిర్యాలలో బీసీ అలై బలై కార్యక్రమం

మంచిర్యాల,అక్టోబర్19, సత్యదీపిక ఉదయం :

బీసీల ఐక్యత, ఆత్మగౌరవం, హక్కుల సాధన, రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీ సమాజ్ ఆధ్వర్యంలో ఈ నెల 22న ఉదయం 11:30 గంటలకు మంచిర్యాల పట్టణంలోని ఎం కన్వెన్షన్ హాల్‌లో బీసీ అలై బలై కార్యక్రమం నిర్వహించనున్నట్లు బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ తెలిపారు.బీసీలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యతను చాటడంతో పాటు కులగణన, రాజకీయ ప్రాతినిధ్యం, విద్యా, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో న్యాయమైన వాటా, సామాజిక న్యాయం వంటి



అంశాలపై చైతన్యం కల్పించడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. బీసీ కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు, మేధావులు, మహిళలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కర్ణకంటి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు బొలిశెట్టి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి బియ్యాల సత్తయ్య, మంచిర్యాల నగర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎండీ షఫీ, నగర ఉపాధ్యక్షుడు ఎండీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరంలో భక్తి శ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు



- సకల వరప్రదాయని శ్రీ పెద్దమ్మ తల్లి

లోకేశ్వరం సత్య దీపిక ఉదయం న్యూస్

లోకేశ్వరం మండల వ్యాప్తంగా శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి.మండల కేంద్రంలోని ముదిరాజుల ఇష్ట దైవం శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో కుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కుంకుమార్చన హారతి కార్యక్రమాలు జరిపారు. నవరాత్రులలో 8వ రోజు నేపథ్యంలో అమ్మవారిని శ్రీ దుర్గా దేవి అవతారంలో అలంకరించారు.,మహిళలు,యువతులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మినపగారెలు,సిరా నైవేద్యాలుగా సమర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ పెద్దలు మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం నవరాత్రులను పురస్కరించుకుని నియమనిష్టలతో అమ్మలగన్న అమ్మ,సకల వరప్రదాయని శ్రీ పెద్దమ్మ దేవిని తొమ్మిది రోజులపాటు కొలుస్తామన్నారు.ప్రజలకు పరిపూర్ణ ఆరోగ్యంలో సిద్ధించాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు వృద్ధి చెందాలని వేడుకున్నామని తెలిపారు. భక్తులకోసం రుచికరమైన వంటకాలతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ పెద్దలు,మహిళలు యువతులు యూత్ సభ్యులు పిల్లలు పాల్గొన్నారు.

అత్యవసర వేళ రక్తదానం .. మానవత్వానికి ప్రతిరూపం నటేశ్వర్

- 51 సార్లు రక్తదానం.. 30 సార్లు రక్తకణాల దానం

మంచిర్యాల,అక్టోబర్ 19,సత్యదీపిక ఉదయం :

అత్యవసర సమయంలో రక్తదానం చేసి న్యాయవాది నటేశ్వర్ మానవత్వాన్ని చాటుకున్నారు.ఆంజనేయ ప్రసాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బెల్లంపల్లికి చెందిన సీనియర్ న్యాయవాది వెంకటేశ్వరరావు కుమార్తె రుద్రమదేవికి అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో ఆయన వెంటనే స్పందించి రక్తదానం చేశారు. ఇప్పటివరకు 51 సార్లు రక్తదానం చేయడంతో పాటు 30 సార్లు రక్తకణాలను దానం చేసి పలువురి ప్రాణాలు కాపాడేందుకు కృషి చేశారు. రాష్ట్రీయ హిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర న్యాయ విభాగ సలహాదారుగా సేవలందిస్తున్న నటేశ్వర్ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.రహీం రక్తదాన సంస్థ వ్యవస్థాపకుడు అబ్దుల్ రహీమ్ సేవలతో స్ఫూర్తి పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు



రాజేష్ తొలిసారిగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నటేశ్వర్, రాజేష్‌లను అబ్దుల్ రహీమ్, రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రం సిబ్బంది అభినందించారు. అత్యవసర సమయాల్లో రక్తదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వారు కోరారు.

ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలి

- కలెక్టరేట్ ఎదుట దీక్షకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి సంఘీభావం

మంచిర్యాల,అక్టోబర్ 19,సత్యదీపిక ఉదయం :

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు చేపట్టిన దీక్షకు ఆయన హాజరై సంఘీభావం తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లకు బీజేపీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు సమయానికి అందిస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధుల చెల్లింపులో జాప్యం చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బేర సత్యనారాయణ, కుర్రె చక్రి, అమిరిశెట్టి రాజ్‌కుమార్, పల్లి రాకేశ్, ఈర్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ జిల్లా కమిటీలో పలువురికి కీలక బాధ్యతలు

-పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

-రఘునాథ్ వెరబెల్లి

మంచిర్యాల ,అక్టోబర్ 19, సత్యదీపిక ఉదయం :

భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీలో



పలువురిని వివిధ పదవులకు నియమించారు. జిల్లా అమ్మకాల కన్వీనర్‌గా కమలాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులుగా బేర సత్యనారాయణ, జిల్లా కార్యదర్శిగా దేవరనేని సంజీవరావు నియమితులయ్యారు. జిల్లా అధికార ప్రతినిధులుగా డేగ బావు, కస్తూరి నాగరాజు, బంగారు వేణుగోపాల్, గర్రిపల్లి వెంకట నర్సయ్య, రాకేష్ రెన్వలను నియమించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ నూతన బాధ్యులకు నియామక పత్రాలు అందజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని రఘునాథ్ వెరబెల్లి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి, మీడియా ప్యానలిస్ట్ తుల ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వైద్య శ్రీధర్, పట్టణ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాజర్షి షా

అదిలాబాదు,అక్టోబర్ 19,సత్యదీపిక ఉదయం :

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను గుర్తించి, సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు సత్వర న్యాయం అందించాలన్నారు.ప్రజావాణిలో విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి పలువురు తమ వినతులను కలెక్టర్‌కు సమర్పించారు.అనంతరం ఈ నెల 26న జోడేఘాట్‌లో నిర్వహించనున్న కొమురం భీం వర్ధంతి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ నిర్వాహకులు ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.